APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 11- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 17 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి 2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర

- బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వెల్లడి
- తెలంగాణభవన్‌లో జూబ్లిహిల్స్ నాయకులు, కార్యకర్తలతో మీటింగ్
- అక్టోబర్ లేదా నవంబర్‌లో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని అంచనా
- ఓటుకు రూ.5వేలు ఇచ్చి గెలవాలని చూస్తోందని కాంగ్రెస్‌పై ఆరోపణలు
- ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్‌ను గెలిపించడమే మాగంటికి సరైన నివాళి
- ఆయన సతీమణికి అందరి ఆశీస్సులు ఉంటాయని కేటీఆర్ ఆశాభావం





**హైదరాబాద్- నీలగిరివార్త :**

అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ. 5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని ఎద్దేవాచేశారు. ఇచ్చిన హామీలు

మిగతా 2వ పేజీలో..

### చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

- నివాళి అర్పించిన కేటీఆర్

2 లో..

## ఆగ మేఘాలపై

### ముంచుకొస్తున్న ముప్పు.. బంగాళాఖాతం నుంచి తరుముకొస్తున్న ఉపరితల ఆవర్తనం

- తెలంగాణలో పలు చోట్ల వర్షాలకు ఛాన్స్
- హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ నెల 14 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం, శుక్రవారం ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో.. వచ్చే నాలుగు రోజుల పాటు హైదరాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్ధిపేట, మెదక్,

మిగతా 2వ పేజీలో..

### వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



2 లో..

**హైదరాబాద్- నీలగిరివార్త:**

ఇటీవల కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

## దేశవ్యాప్తంగా ఓటరు కార్డుల ప్రక్షాళన



- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు చర్యలు
- అక్టోబర్‌నుంచి ప్రారంభమయ్యే అవకాశం
- భారత ఎన్నికల సంఘం తాజా నిర్ణయం
- అన్నిరాష్ట్రాల సీఈవోలతో సీఈసీ మీటింగ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియపై ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఇందుకు సంబంధించిన సన్నాహాలను చర్చించారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారు(సిఈఓ)లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రతిపాదనకు వారి ఆమోదం లభించింది. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఇలాంటి ఓటర్ల జాబితా సవరణ నిర్వహించింది. ఇదే పక్రియను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసేలోగానే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రకటన రావచ్చుని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం కాన్ఫరెన్స్ కమ్ వర్క్‌షాప్

మిగతా 2వ పేజీలో..



### మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

**భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన**

**వాషింగ్టన్ :**

సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి

మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- రక్షణశాఖ భూములు బదిలీ చేయాలన్న సిఎం రేవంత్



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖమంత్రిం రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలు పరి ష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరమని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా మెహదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని, మరో ముఖ్యమైన రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్- కరీంనగర్ - రామగుండంలను కలిపే

మిగతా 2వ పేజీలో..



### రేపే ఉప రాష్ట్రపతి ప్రమాణం

- రాధాకృష్ణన్ చేత ప్రమాణం చేయించనున్న రాష్ట్రపతి ముర్ము
- రాష్ట్రపతి భవన్‌లో అతిథుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు
- అధికార, ప్రతిపక్షాల ఎంపీలు హాజరయ్యే అవకాశం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈ నెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా

మిగతా 2వ పేజీలో..



### ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

- మోడీ, అమిత్ షాలపై ఖర్గే విమర్శలు

**గాంధీనగర్ :**

భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..

## నేపాల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటు

- మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీకి బాధ్యతలు
- జెన్-జెడ్ ఉద్యమకారులు మొగ్గు

**ఖాట్మండ్ :**



కల్లోల నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో తాత్కాలిక సారథిని ఎన్నుకునేందుకు అక్కడి యువత ముమ్మర చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు జెన్-జెడ్ ఉద్యమకారులు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. తాత్కాలిక సారథిగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆమె కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అవినీతికి వ్యతిరేకంగా నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్యమం హింసాత్మక ఘటనలకు దారితీయడంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్-జెడ్ ఉద్యమకారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు 5వేల మంది బుధవారం వర్చువల్‌గా సమావేశమై మంతనాలు జరిపారు. కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షాను తొలుత పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఆయన నుంచి స్పందన రాలేదని

మిగతా 2వ పేజీలో..



### బిజెపిని నాశనం చేసే కుట్రలు

- రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు
- పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడూ తనకే
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్

2 లో..

## సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

- ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం
- సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం
- జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదని హెచ్చరిక
- రప్పా.. రప్పా అంటూ రాజకీయం చేస్తు ఊరుకోం
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని ప్రకటన
- కూటమి ప్రభుత్వంతో ఎపికి మహర్దశ పట్టిందని వెల్లడి
- అనంత సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు



**అనంతపురం- నీలగిరివార్త :**

సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణంపెరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహనమిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటోడ్రైవర్‌కు రూ. 15వేల చొప్పున ఇస్తామని తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. సూపర్6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు

మిగతా 2వ పేజీలో..



# నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

**సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష**

**హైదరాబాద్- నీలగిరివార్త:** నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలుండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమా చార పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికా రులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# బిజెపిని నాశనం చేసే కుట్రలు

- రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు
- పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడూ తనకే
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్



**హైదరాబాద్- నీలగిరివార్త :** బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోంద న్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోంద న్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడు స్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు.

# రేపే ఉప రాష్ట్రపతి ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి..**

మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

**మొదటిపేజీ తరువాయి..**

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభారుపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ- లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు- వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

**నివాళి అర్పించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలం గాణ పోరాటస్ఫూర్తికి నిదర్శనమని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొని యాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవనిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీ-ఆర్ స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వ హించాలని నిర్ణయించిందని కేటీఆర్ తెలిపారు. బహుజన చైత న్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు తెలిపారు.

# పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి

- అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం
- గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం



తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామా రెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బ తిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మ రం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని తన కార్యాలయం లో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహా యక చర్యలపై ఆయాశాఖల వారీగా ప్రభుత్వ ప్రధానకార్య దర్శి కె.రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముం దస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచిం చారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు.

# ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

**మొదటిపేజీ తరువాయి..**

ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

# నేపాల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి..**

తెలిసింది. దీం తో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు 'జెన్-జెడ్' ప్రతినిధులు మొగ్గుచూపినట్లు నేపాల్ మీడియా వెల్లడించింది. బాధ్య తలు స్వీకరించేందుకు కర్కీ సిద్ధమైతే.. తొలుత ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో భేటీ కావాల్సి ఉంటుంది. ఆ తర్వాత అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ ఆమోదం పొందాల్సి ఉంటుందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సుశీలా కర్కీ (72)కి నేపాల్ చరిత్రలో ప్రముఖ స్థానం ఉంది. తొలుత ఉపాధ్యాయురాలిగా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత న్యాయవ్యవస్థలో అడుగుపెట్టారు. నిర్భయంగా, సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మరకలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009లో సుప్రీంకోర్టులో అడుగుపెట్టి.. శాశ్వత న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2016లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టి.. నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. నేపాల్‌లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు ముగ్గురు పోలీసులు సహా 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో 633 మంది గాయాలపాలైనట్లు తెలిపారు. ఆందోళనల్లో గాయపడిన నేపాలీ కాంగ్రెస్ చీఫ్, మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా, ఆయన భార్య, విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్‌బాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరు కోలుకుంటున్నట్లు తెలిసింది. నేపాల్‌లో ఆందోళనలు అదుపులోకి రాకపోవడంతో సైన్యం నిరవధిక కర్ఫ్యూ విధించిన సంగతి తెలిసిందే.

# సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

**మొదటిపేజీ తరువాయి..**

ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జన సేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15 వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తుచేశారు.సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ-చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు- కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబి నేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తు న్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాల కులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ- ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, సభకు హాజరయ్యారు.



# జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర

**మొదటిపేజీ తరువాయి..**

ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోద రుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్ని క కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియో జకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అం దరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

# ఆగమేఘాలపై

**మొదటిపేజీ తరువాయి..**

కామారెడ్డి, జిల్లాల్లో పలు చోట్ల గురువారం కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశముందన్నారు. దీంతో పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. జోగు లాంబ జిల్లాలో ఇవాళసాయంత్రం పిడుగుపాటుకు ముగ్గురు కూలీలు మృతి చెందారు. బుధవారం సాయంత్రం సికింద్రా బాద్, బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, ప్యారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతంలో వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొన్న నగరవాసులు ఒక్కసారిగా కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. భారీ వర్షంతో రహదారు లపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

**మొదటిపేజీ తరువాయి..**

తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోం దని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచిఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు వెల్ల డించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ-వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు. ఈ భేటీ అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కు కున్నట్లు ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

# ఓటరు కార్డుల ప్రక్షాళన

**మొదటిపేజీ తరువాయి..**

మాదిరి సాగింది. ఈ సందర్భంగా ఎప్పటిలోగా ఈ ప్రక్రియ చేపట్టే అవకాశం ఉందని సిఈఓల అభిప్రాయాలను తెలుసు కున్నారు. చాలా మంది అక్టోబర్ నుంచి సర్ చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ నెలలో అందుకు అవసరమైన సన్నాహాలు పూర్తి చేస్తామని కూడా కమిషన్‌కు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కోసంచేయాల్సిన సన్నాహాలపై దృష్టి పెట్టారు. సవరణ సమ యంలో ఓటర్లను ధృవీకరించేందుకు అవసరమైన పత్రాల జాబితా సిద్ధం చేయాలని కూడా ఎన్నికల కమిషన్ రాష్ట్రాల సిఈఓలను ఆదేశించింది.స్థానికంగా సులభంగా అందుబా టులో ఉండే సర్టిఫికెట్లపై ఆధారపడి ఈ ప్రక్రియ సాగుతుం ది. ఇవి ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాదిరిగా ఉండవచ్చు. అర్హత ఉన్న ప్రతి ఓటర్ పేరును ఓటర్ల జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం అని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## శ్రీ శ్రీ వీరభద్ర అసోసియేషన్ మినీ టాక్సీ అధ్యక్షుడుగా దొంతర వేణి కుమారస్వామి ఉపాధ్యక్షుడు తుమ్ముల సంపత్

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 10)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ శ్రీ శ్రీ వీరభద్ర అసోసియేషన్ మినీ టాక్సీ డ్రైవర్ల సమక్షంలో బుధవారం రోజున ఎన్నికలు జరిగాయి ఈ సందర్భంగా అధ్యక్షుడు దొంతర వేణు కుమార్ స్వామి గౌరవ అధ్యక్షుడు చెవుల శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ లో ప్రతి ఏఒక్క డ్రైవర్ కు ఆర్థిక సమస్యలు ఎదురైన యూనియన్ తరపున నుండి ప్రతి ఒక్క డ్రైవర్ కుటుంబానికి ఆపద సమయంలో సహాయ సహకారాలు అందిస్తూ అన్నదమ్ములగా కలిసిమెలిసి ఉండి ఆపదలో ఆదుకోవాలని తెలిపారు శ్రీ శ్రీ వీరభద్ర మినీటాక్సీ అసోసియేషన్ఎన్నికల్లో భాగంగా క్యాషియర్ గా ఎండి అజ్జు కార్యదర్శి చీరాల సుధాకర్ ఎన్నికయ్యారు పాలకవర్గ సభ్యులు అరకాలచేరాలు ఈశ్వర్ఆవుల రమేష్ మిట్టపల్లి రమేష్ నాగేంద్రబాబు సాగర్ చంటి కార్యక్రమంలో పాల్గొన్నారు



## ముల్కనూర్ ఎస్సైని సన్మానించిన శ్రీ శ్రీ వీరభద్ర మినీ టాక్స్ అసోసియేషన్ డ్రైవర్లు

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 10)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజు గారిని బుధవారం రోజున మినీ టాక్సీ డ్రైవర్లు మర్యాదపూర్వ కలిసి చాలువతో సత్కరించారు అనంతరం ఎస్సై రాజు టాక్సీ డ్రైవర్లతో మాట్లాడుతూ డ్రైవర్ అనే వృత్తి చాలా విలువైన దానిమరియు డ్రైవర్ వైద్యుడు ప్రజలకు మూడో కన్ను లాంటి వాడని అలాంటి వృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూ ప్రజల మధ్య మమేకంతో ఉండే పూర్తిబాధ్యత ప్రతి ఒక్క డ్రైవర్ బాధ్యత అని మరియు ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని దీని వలన కుటుంబాలకు అనివార్య కారణాల వలన ఎలాంటి ప్రమాదాలు జరిగిన కుటుంబం సభ్యులు రోడ్డు ల మీద పడకుండా ఇన్సూరెన్స్ అనేది కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు అదేవిధంగా ప్రతిరోజు నిత్యంవాహనాలలో ప్రయాణిస్తున్న వ్యక్తులు కదలికలు అనుమాన స్పందంగా వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తే తక్షణమే పోలీస్ స్టేషన్ 108 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని డ్రైవర్లకు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చెవుల శ్రీనివాస్ అధ్యక్షుడు దొంతర వేణి కుమారస్వామి ఉపాధ్యక్షుడు తూముల సంపత్ క్యాషియర్ ఎండి అజ్జు కార్యదర్శి చేరాల సుధాకర్ పాలకవర్గ సభ్యులు పరకాల చేరాలు గుర్రపు కొమరయ్య ఆవుల రమేషు మిట్టపల్లి రమేష్ నాగేంద్రబాబు ఈశ్వర్ సాగర్ చంటి పాల్గొన్నారు



## నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్నీ సన్మానించి భీమ్ యూత్ సభ్యులు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబరు 10**

ఎల్కతుర్తి మండల నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన చింతలపల్లి గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుకునే సంతాజీనీ వారి స్వగ్రామమైన చింతపల్లి గ్రామ భీం యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సత్కార కార్యక్రమంలో సంతాజీకి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామానికి చెందిన సంతాజీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణం ఆయన నాయకత్వంలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని మేము విశ్వసిస్తున్నాం అని అన్నారు సన్మానం అనంతరం సుకునే సంతాజీ మాట్లాడుతూ రైతు ఒక్కరే ఈ దేశానికి అన్నదాత రైతు సంక్షేమం కోసం మార్కెట్లో పారదర్శకత తీసుకువస్తాను రైతులకు న్యాయమైన ధరలు అందేలా కృషి చేస్తాను మార్కెట్లో సదుపాయాల కల్పన ఆధునీకరణకు ప్రాధాన్యం ఇస్తాను గ్రామాభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తాను అని స్పష్టం చేశారు మండలంలోని రైతులు మహిళలు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు మన ప్రాంతానికి ఇంత పెద్ద గౌరవం లభించడం చాలా ఆనందంగా ఉంది రైతు సంక్షేమం కోసం సంతాజీ నిరంతరం శ్రమిస్తారని మాకు నమ్మకం ఉంది అని వారు అన్నారు ఈ సత్కార కార్యక్రమంలో భీం యూత్ సభ్యులు మండల ప్రముఖులు రైతు సంఘాల ప్రతినిధులు మహిళా మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు



## కొత్త ట్రాన్స్ఫరానికి నిధులు మంజూరు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తాళ్లపూడి మండలం పైడిమెట్ట లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకం నకు సంబందించిన ట్రాన్స్ఫార్మర్ కాలిపోయినందున శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు త్వరితగతిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నియోజకవర్గం పరిధిలో రూ. 9,75,000/- నిధులతో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించడం జరిగింది. సదరు ఉత్తర్వులు ఇరిగేషన్ అధికారులకు అందించడమైనది మరియు ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో డెవలప్మెంట్ పనులపై రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైడిమెట్ల ఎత్తిపోతల పథకం వైస్ చైర్మన్ గన్నిన సత్తిబాబు పాల్గొన్నారు



## ప్రభుత్వాన్ని, రైస్ మిల్లు యజమానిని మోసం చేసిన ముగ్గురు రిమాండ్ - రూ. 6కోట్ల 38 లక్షలు స్వహా

**తాండూరు, సెప్టెంబర్ 10 :**

ప్రభుత్వాన్ని, రైస్ మిల్లు యజమానిని మోసం చేసి రూ. 6కోట్ల 38 లక్షలు 51 వేలు స్వహాముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. యాలాల మండలం సర్వేనెంబర్ 81/1 చెన్నారం గ్రామంలో కృష్ణ సాయి రైస్ ఇండస్ట్రీస్ పేరుతో సంఘం రవీందర్ గౌడ్ రైస్ మిల్లును కొన్నాడని అట్టి రైస్ మిల్లును లీజుకు నడుపుకొనుటకు తాండూర్ కు చెందిన అవిటి సంతోష్ కుమార్ కి 2022 సంవత్సరంలో, సంవత్సరానికి 10 లక్షల రూపాయలు చొప్పున లీజుకు ఇచ్చాడు. ఈ కృష్ణ సాయి రైస్ ఇండస్ట్రీస్ ని లీజుకు నడుపుతున్న సంతోష్ ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లని మిల్లు ఆడించిన తర్వాత ప్రభుత్వానికి తిరిగి ఇవ్వవలసిన బియ్యాన్ని సంబంధిత గోడౌన్లకి చేర్చకుండా అక్రమంగా తరలించారు.

2022 - 23 సంవత్సరంలో 142 క్వింటాళ్ల వడ్లు,2023 - 24 సంవత్సరంలో 17,265 క్వింటాళ్ల వడ్లు మొత్తంగా 17408 క్వింటాళ్ల వడ్లని పక్కదారి మరలిచారని, అందుకుగాను రవీందర్ గౌడ్ కి 6 కోట్ల 38 లక్షల 51000 వేల రూపాయల పెనాల్టీని విధిస్తూ నోటీసు ఇచ్చినారని, మిల్లును లీజుకు తీసుకుని నడుతున్న సంతోష్ కుమార్, అతని పార్ట్నర్ అయిన చెల్లా వెంకటేశం సంతోష్ కుమార్ భార్య అయిన శ్వేత కలిసి మిల్లును ఆడించిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లకు తరలించి ప్రభుత్వానికి ఇవ్వకుండా మోసం చేస్తూ తనకి ఆరు కోట్లకు పైగా పెనాల్టీ వచ్చేలా చేసి మోసం చేసారని సంఘం రవీందర్ గౌడ్ యాలాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న యాలాల పోలీసులు సివిల్ సప్లై అధికారులకు నుండి డాక్యుమెంట్స్ నీ, కృష్ణ సాయి ఇండస్ట్రీస్ కి సరఫరా అయిన లారీల వివరాలు, వాటిని రిసీవ్ చేసుకున్న వారి వివరాలు సంతోష్ కుమార్ యొక్క బ్యాంకు ఖాతాలు పరిశీలించడం జరిగింది. సంతోష్ కుమార్ ని చెల్లా వెంకటేశం ని నిలదీసి సంగం రవీందర్ గౌడ్ నిలదీయగా చేసిన తప్పును అంగీకరించి ఐదు కోట్ల పది లక్షల రూపాయలకు మూడు చెక్కులు అందజేసినట్టుగా చెప్పారు. అందులో ఒక చెక్కు సంతోష్ కుమార్ ఇచ్చినట్టు మరో చెక్కు సంతోష్ కుమార్ భార్య శ్వేత ఇచ్చినట్లు, మూడవ చెక్కుని చెల్లా వెంకటేష్ ఇచ్చినట్లుగా ఉన్నాయి.అట్టి చెక్కులను ఫిర్యాదుదారుడు రవీందర్ గౌడ్ తన హెచ్డిఎఫ్సి బ్యాంకులో డిపాజిట్ చేయగా, అట్టి మూడు చెక్కులు కూడా అకౌంట్లో నగదు లేని కారణంగా చెక్ బౌన్స్ అయ్యాయని అంతేకాకుండా ఒక చెక్ అకౌంట్ సంతోష్ భార్య శ్వేత పేరుపై లేదని అట్టి ఎకౌంటు సంతోష్ పేరుపైనే ఉందని బ్యాంకు వారు తెలియజేశారు.కేసు విచారణలో తేలింది ఏమనగా 2022 - 23 ఖరీఫ్ రబీ సీజన్లో, 2023 - 24 ఖరీఫ్ రబీ సీజన్లో ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లని కొంతవరకు మిల్లు ఆడించి బియ్యాన్ని ప్రభుత్వానికి సరఫరా చేసి మిగతా వడ్లని బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో తనకు తెలిసిన వ్యక్తులకి అమ్మినారని తెలిసింది. అంతేకాకుండా రవీందర్ గౌడ్ ని మరోసారి మోసం చేయాలని ఉద్దేశంతో సంతోష్ కుమార్ తన పార్ట్నర్ అయిన చెల్లా వెంకటేష్ సూచన మేరకు ఒక చెక్కును తన భార్య శ్వేత సంతకాన్ని తనే ఫోర్జరీ చేసి రవీందర్ గౌడ్ కు ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా వారు ఇచ్చిన మూడు చెక్కులు మొత్తం ఐదు కోట్ల పది లక్షల రూపాయలు కూడా తమ బ్యాంకు అకౌంట్ లో నగదు ఉంచని కారణంగా బౌన్స్ అవడం జరిగింది. రవీందర్ గౌడ్ కి మిల్లు నడపడంలో అనుభవం లేని విషయాన్ని గమనించి %ూ%2) చెల్లా వెంకటేష్, %ూ%1)సంతోష్ కుమార్ లు ప్రభుత్వం నుంచి తీసుకున్న వడ్లని బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని ఫిర్యాదుదారుడికి 6 కోట్ల 38 లక్షల 51 వేల రూపాయల డిమాండ్ నోటీస్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ వారు ఇవ్వడానికి కారకులయ్యారు.విచారణ ద్వారా %ూ%1) సంతోష్ కుమార్, %ూ%2) చల్లా వెంకటేషంలు ఫోర్జరీ , ఫ్రాడ్ చేశారని రుజువయినందున వారిద్దరిని యాలాల పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది .ఈ కేసులో వారు ఇంకా ఎంత మందిని మోసం చేశారు బ్లాక్ మార్కెట్లో ఈ వడ్లను ఎవరికి అమ్మారు అక్రమంగా సంపాదించిన డబ్బుని ఏ విధంగా ఎక్కడ పెట్టారు అనే విషయాన్ని తెలుసుకోవడం కొరకు పోలీస్ కస్టడీ కోరినట్లు డిఎస్పీ బాలకృష్ణా రెడ్డి తెలిపారు .

## వేములవాడ మూల వాగు మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పనులు ప్రారంభం

### కొనసాగుతున్న బ్రిడ్జి వద్ద భూమి చదును చేసే ప్రక్రియ హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్దగల మూలవాగు పై మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభ మయ్యాయి బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా మొదటగా పిల్లర్ల వద్ద జెసిబి లతో భూమిని చదును చేసే ప్రక్రియ కొనసాగుతుంది రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో పనులు ప్రారంభం కావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు



## కరాటేలో గౌతమ్ గ్రూప్ విద్యార్థుల ప్రతిభ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హైదరాబాద్లో జరిగిన కరాటే కుంగ్ ఫు పోటీల్లో వేములవాడ గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ప్రతిభ చాటారు. విజేతలైన విద్యార్థులు ఎల్లో బెల్ట్ సాధించగా, వారి ప్రతిభను గుర్తిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ హరికిషన్ బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ%కరాటే కేవలం ఆత్మరక్షణకే కాకుండా విద్యార్థుల ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించడంలో కూడా ఉపయోగపడుతుందని తెలిపారు..తన్వి, రిషి, చందర్, శివమణి, భవిత్, సామర్థ్ విజయాలు సాధించగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారిని అభినందించారు.



## నూతన వస్త్రాలంకరణ వేడుకలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నాగయ్యపల్లి గ్రామంలో "గుంటి మోక్షిత" నూతన వస్త్రాలంకరణ వేడుకలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సర్పంచ్ గర్రెపల్లి వెంకటి గౌడ్ ముత్త మహేష్, మంద అనిల్ బాలాగోని రాజు మంద హన్మయ్య తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ పట్టణం భవంతరావు నగర్ లో పిడుగుపాటు

### ఇంటిపై పిడుగు పడటంతో ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్లో అకస్మాత్తుగా చిన్నపాటి వర్షం తో పిడుగుపాటు చోటుచేసుకుంది ఆకస్మికంగా పిడుగు ఒక వ్యక్తి ఇంటిపై పడటంతో ఇంట్లో ఉన్న టెలివిజన్ ఫ్రిజ్ ఫ్యాన్స్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయి ఇంటి పైభాగంలోని గోడకు పిడుగు తగలడంతో కొంత భాగం కూలిపోయింది ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు అయితే ఇంట్లో ఉన్న వారికి ఎలాంటి ప్రాణాపాయం జరగక పోవడం ఊరట కలిగించింది వర్షాకాలంలో పిడుగుపాట్లు ఎక్కువగా సంభవించే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు





# నీలగిరివార్త

## సంపాదకీయం

# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలో విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్ళుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

## అడ్డూరు వద్ద ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ

### ఆటో డ్రైవర్ మృతి నలుగురికి గాయాలు, ఒకరి పరిస్తితి విషమం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



చోడవరం మండలం అడ్డూరు సమీపంలో బుధవారం సాయింత్రం ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవర్ కురచా నాగభూషణం (40) మృతి చెందగా, నలుగురు ప్రయాణికులు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు చీడికాడ మండలం జైతవరం గ్రామానికి చెందిన వారు. వీరంతా గాజువాక లో ఎస్.ఆర్.ఎం.టి లో కళాశీలుగా పనిచేస్తున్నారు. వీరిలో కురచా నాయుడు విశాఖ డైరీ లో వెటర్నరీ డాక్టర్ గా పని చేస్తున్నాడు. వీరంతా బుధవారం దేవరాపల్లి మండలం తెనుగుపూడి గ్రామంలో జరిగిన పెదకర్మ కార్యక్రమానికి వెళ్లి తిరిగి గాజువాక వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆటో డ్రైవర్ కురచా భూషణం మృతి చెందగా, దెబ్బలు తగిలిన వారిలో కురచా వరహామూర్తి, కురచా గంగునాయుడు, కురచా నాయుడు, మతల వరాహమూర్తి లున్నారు. వారిలో కురచా శంకర్, పరిస్తితి విషమంగా ఉంది. సంఘటనా స్థలానికి చోడవరం ఎస్సై జోగారావు సిబ్బంది చేరుకొని శంకర్ ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. మిగిలిన వారిని చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని సొవ్వ పంచాయితీ కమలబంధ, సాగిరివ లస గ్రామాల రోడ్డు సమస్యను పరిష్కరించాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు బుధవారం కలిసి వినతి పత్రని అందజేసినట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సొవ్వ పంచాయితీ నాయకులు పాంగి నరసింగరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడ తూ సొవ్వ పంచాయితీ మలబంధ, సాగిరివలస గ్రామాల రోడ్డు సమస్యను పరిష్కరించాలని, గ్రామాల్లో ఏదైనా అనారోగ్యనికి గురైన , ఎమర్జెన్సీ అయితే అంబులెన్స్ వెళ్ళడానికి వీలు లేకుండా ఉందని, జన్మన్ గృహాలు నిర్మాణం కొరకు ఇసుక, కాంక్రీట్, సిమెంట్ వంటి గృహానికి కావలసిన పరికరాలు తీసుకొని వెళ్ళడానికి తీవ్రంగా రించామని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబందిత పంచాయితీ రాజ్ డీఈఈతో ఫోన్ ద్వారా మాట్లాడి రోడ్డు సమస్య పరిష్కరించాలని ఆదేశించగా డీఈఈ మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు నిర్మాణం కొరకు కొంతా పనులు జరిగిందని అయితే రోడ్డు నిర్మాణం కొరకు కేటాయించిన నిధులు సరిపోకపోవడంతో పనులు మధ్యలో నిలిపివేసారని ఎన్ఆర్ఆజీఎస్ ద్వారా నిధులు కేటాయించాలని కలెక్టర్ దృష్టికి ప్రతిపాదనలు పెట్టామని ఇంకా నిధులు కేటాయించాలేదని ఎమ్మెల్యేకు వివరించారు. ఈరోడ్డు నిర్మాణంకు కలెక్టర్ దృష్టికి మరోసారి గ్రామస్తులు రిక్వెస్ట్ పెడితే త్వరగా సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులకు డీఈఈ పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు

## - పదేపదే సిఎం రేవంత్,మంత్రుల ప్రదక్షిణలు

**హైదరాబాద్,సెప్టెంబర్10నీలగిరి వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీ యాత్రలు చేశారు. ఏ చిన్నపనయినా అధిష్టానం అనుమతి తప్పనిసరి. ఫోన్‌లో మాట్లాడడడానికి ఉండదు. కేవలం వ్యక్తిగతం గా పరదా చాటున మాట్లాడాల్సిందే.ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఈ విషయంలో మాత్రం ఫ్యూడల్ విధానంలోనే సాగుతున్నారు. సిఎంలు సామంతరాజుల్లా ఢిల్లీ చుట్టు చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. సిఎంగా రేవంత్ రెడ్డికి కూడా ఇది తప్పడం లేదు. తెలంగాణ రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడూ అని ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణ మిగిలే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నప్రతిసారీ ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. కాంగ్రెస్ అధిష్టానంలో రేవంత్ రెడ్డి వెళ్లిన ప్రతిసారీ చర్చలు జరుపుతారు. అనేక సమస్యలు ప్రస్తావిస్తారని తెలుస్తోంది. కానీ పెద్దగా ఫలితం ఉండడం లేదు. మంత్రివర్గ విస్తరణ పూర్తిస్థాయిలో జరగలేదు. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్ల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్ నియామకం అయ్యాక ఆయనను కేబినేట్‌లోకి తీసుకుంటారని అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది కీలక పాత్ర. ఆయన లేకుండా ఉద్యమాన్ని చూడలేం. అందుకే తొలి ప్రాధాన్యం ఆయనకే ఉంటుందని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. కోదండరామ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా స్పష్టత ఉంది. ఇక రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు నేటికీ మంత్రి పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ అమాత్య పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయన్నది చూడాలి.

# కాంగ్రెస్‌పై అసంతృప్తి సెగలు

## ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మఠాష్

## చాకలి ఐలమ్మకు వేముల నివాళి

**నిజామాబాద్,సెప్టెంబర్10నీలగిరి వార్త ప్రతినిధి**

సుప్రీం తీర్పుపై తాత్సారం చేయడం సరికాదని, ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా తేల్చాల్సి ఉంది. మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ పదిమిందిపై వేటు పడక తప్పదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ విజయం తప్పదని వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేముల ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉండేదన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు. కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు కెసిఆర్ అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఇవేవీ కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు తప్ప, నీటిని ఎత్తిపోసి వినియోగించుకునే ఆలోచనలు చేయడం లేదన్నారు. తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యమని అన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ఇప్పుడు ఈ పదినెలల్లో మరోమారు అదే రుజువయ్యిందని వేముల అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతు లయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడం తో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేసామని పేర్కొన్నారు. కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కానీ కాంగ్రెస్ తిరోగమన విధానాలు మనకు శాపంగా మారాయని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

## పదునెక్కుతున్న హైడ్రా కోరలు - ఆక్రమణదారుల్లో గుబులు

**హైదరాబాద్,సెప్టెంబర్10నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు అప్పగించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను రైతులకు అందించడంలో ఘోర విఫలం

## బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు. బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన గాడి తప్పిందని, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ముఖ్యమంత్రి ,మంత్రులు, కక్ష్య సాధింపు రాజకీయాలతో, అబద్ధాలతో, కాలం వెళ్లదీస్తున్నారని, పైగా తమ అసమర్ధతను ప్రతిపక్షపార్టీలపై నెడుతున్నాడని, బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పై సిబిఐ కేసులు ఈ పెట్టి బయటపెడుతున్నారని, సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బి ఆర్ టి యు, రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్. కృష్ణయ్య విమర్శించారు ఒకపక్క రాష్ట్రంలో రైతులకు ఎరువులు సకాలంలో అందక, రాష్ట్రవ్యాప్తంగా రోజుల తరబడి ఆందోళన చేస్తున్న, అర్ధరాత్రి నుండి కిలోమీటర్ల మేర, లైన్లు కడుతున్న, రైతులకు యూరియ అందించడం లేదనీ, యూరియాను రైతులకు అందించడంలో ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ,ఘోరంగా విఫలం చెందిందని, విమర్శించారు రైతు సమస్యలు పరిష్కరించడంలో, రైతులకు రెండు లక్షలు ఒకేసారి, అందరికీ, రుణమాఫీ చేయడంలో, రైతుబంధు, రైతు బీమా పథకం, యూరియా, ఎరువులు, విత్తనాలు, సకాలంలో ఇవ్వ నందుకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలా జరగలేదని తెలియ జేశారు. కాంగ్రెస్ పార్టీ , ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడం లేదని, అమలు చేయకపోగా, ప్రజలను పక్కదారి పట్టించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి , మంత్రులు, ఆరితేరినారని కృష్ణయ్య ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్నీ అడిగితే, రాష్ట్రం అప్పులపాలు అయ్యిందని, తప్పుడు మాటలు మాట్లాడు తున్నారనీ విమర్శించారు ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని,కార్మికులకు నెలల తరబడి జీతాలు పెండింగులో ఉన్నాయని, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న , పెన్షన్లు పెంచడం లేదని, చదువుకున్న అమ్మాయిలకు స్కూటీలు ఇవ్వడం లేదని, కళ్యాణ లక్ష్మి తులం బంగారం నేటికీ ఇవ్వడంలేదని, నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం లేదని, నిరుద్యోగభృతి గూడ నేటికి ఇవ్వడం లేదని, కార్మికులకు కనీసా వేతనాలు అమలు చేయాడం లేదని కృష్ణయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలవంతంగా రైతుల నుండి భూములు లాక్కుంటున్నారని, భూములు ఇవ్వము అన్న రైతులపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన స్వార్ధ రాజకీయాల కోసం రైతులను నట్టేట ముంచుతున్నాడని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం లిఐడ్రా అనే ఒక సంస్థను పెట్టి , మూసీ ప్రక్షాళన పేరుతో పేదల భూములు లాక్కోవడం కోసం, పేదల ఇండ్లను దారుణంగా కూల్చి వేశారని, వేలాది పేదల కుటుంబాలను బజారు పాలు చేశారని విమర్శించారు. ఇందిరమ్మ ఇల్లు గ్రామాల్లో, పట్టణాల్లో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని, నిజమైన ఇండ్లు లేని పేదలకు, కొత్తగా పెళ్లయిన యువతకు, ఇవ్వలేదని విమర్శించారు ఆసియా ఖండంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అయినా, లక్షల ఎకరాలు సాగుఅవుతున్న సగం తెలంగాణ రాష్ట్రం సాగునీటితో సస్యశ్యామలమయ్యే ప్రాజెక్టు , బిఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ , ఈ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, కరువులేని రాష్ట్రంగా ఉండాలని, 80,000 /- కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, ప్రాధాన్యతగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును, మేడిగడ్డలో రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే అంత పెద్ద ప్రాజెక్టు ని, అవినీతి ప్రాజెక్టుగా బదనాం చేయడం, కేసీఆర్ కు వస్తున్న పేర్లు జీర్ణించుకోలేకపోవడం, రాష్ట్ర ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నిజా నిజాలు తెలుస్తాయని. ఈ విషయంలో ముఖ్యమంత్రి , మంత్రులను వారు చేస్తున్న అబద్ధ ప్రచారాలను, తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని, విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే వెంటనే స్థానిక సంస్థల



ఎన్నికలు నిర్వహించాలని, అందులో తెలంగాణ ప్రజల దమ్మేంటో తెలియజేస్తారని కృష్ణయ్య అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రిపై , మంత్రులపై, తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిందని అసమర్ధ, మరియు చిల్లర ముఖ్యమంత్రిగా, రేవంత్ రెడ్డి మంత్రులు పేరు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి మంత్రులకు వ్యక్తిగత సంపాదన మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర పాలన మీద లేదని విమర్శించారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన, ఆరు గ్యారంటీలు, 420 హామీలు, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున, కాంగ్రెస్ పార్టీకి ,ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా, ఆందోళన ,పోరాటాలు ,చేపడుతామని కృష్ణయ్య హెచ్చరించారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని

## - రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బుధవారం కోట్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడి, చౌక ధర దుకాణాలను కమిషన్ సభ్యులు భారతి, శారద , ఆనంద్ లతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళిక బద్ధంగా మెనూ ను రూపొందించిందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ప్రజల, విద్యార్థుల సమస్యలను తెలిపేందుకు పాఠశాల, చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని ఆయన తెలిపారు.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.మాతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేసిన వివరాలను పరిశీలించిన కమిషన్ సభ్యులు సిబ్బందిని ప్రశంసించారు.
ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన ప్రజలు మండల కేంద్రంలో 24 గంటలపాటు వైద్య సేవలు ఉండాలని అదేవిధంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. కమిషన్ చైర్మన్ పర్యటనలో డిఆర్డిఏ శ్రీనివాస్, డిఇఓ రేణుకా దేవి, డీఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# నిందితులని త్వరగా పట్టుకోవాలి

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 10**

అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ బ్లాక్ 2, ఫ్లోర్ నంబర్ 8, డోర్ నంబర్ 805లో చోరీ జరిగినట్లు సమాచారం. బాధితురాలు రాణి మీడియాతో మాట్లాడుతూ, 32 ఇంచ్‌ల ఫిలిప్స్ ఎల్‌ఈడీ టెలివిజన్, బంగారం మరియు నగదు చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసు శాఖను వేగంగా కేసును పరిష్కరించాలని కోరారు.
బాధితురాలు రాణి మాట్లాడుతూ, "మా ఇంట్లో జరిగిన ఈ చోరీ వల్ల మేము తీవ్ర ఆందోళనలో ఉన్నాము. పోలీసు శాఖ వెంటనే చర్యలు తీసుకొని దొంగలను పట్టుకుని, మా వస్తువులను తిరిగి పొందేలా సహకరించాలని కోరుతున్నాము," అని అన్నారు. ఈ చోరీ ఘటనపై స్థానిక పోలీసులు విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాల కోసం పోలీసు శాఖ నుండి అధికారిక ప్రకటన కోసం ఎదురుచూడాలి.



# ఘనంగా సాకలి ఐలమ్మ 40వ, వర్ధంతి

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా బుదవారం నాగోల్ రజక సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె పోరాటం జీవితానికి, మహిళా సాధికారానికి మార్గదర్శి అని ఆమె చూపిన మార్గంలో నడవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చుకయ్య , తదితరులు పాల్గొన్నారు.




# బి.యన్ రెడ్డి నగర్ లో ఘనంగా వర్మోరా టైల్స్, బాత్ వేర్ ఎక్స్ క్లూజివ్ షోరూం ప్రారంభం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు10):**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్ రెడ్డి నగర్ ఫేస్ 1లో మెయిన్ రోడ్డు నాగార్జున సాగర్ హైవే లో మెట్రో స్టోన్స్ అండ్ గ్రానైట్ వారి వర్మోరా యూనివర్స్ టైల్స్, బాత్ వేర్ ఎక్స్ క్లూజివ్ షోరూం ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకుడు ఎం. సురేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన షోరూమ్ ను బి.ఎన్.రెడ్డి నగర్ వనస్థలిపురం మాజీ బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ముద్దగొని లక్ష్మీప్రసన్న రామహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా వేర్వేరుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బి.యన్ రెడ్డి నగర్ లో అత్యాధునిక టైల్స్ షోరూమ్ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన టైల్స్, మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు ఎం. సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్మోరా టైల్స్ ఎం.డి మనీష్ వర్మోరా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు రాజకీయ నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి

### వేడుకలను ఘనంగా జరిపి నివాళులు అర్పించారు.

### పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ గారి నేడు 40 వ వర్ధంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ నేతలు నిర్వహించి ,చిత్ర పటానికి పూల మాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ గారు భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుల కనికే తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.
బడుగు బలహీనవర్గాలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా ఉపాధి ఉద్యోగ పరంగా తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుటకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయుటకు గాను, బీసీ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీలకు సమాన వాటాను కల్పించుటకై బీసీలు సమిష్టిగా సమన్వయంతో సమాలోచనలతో ఉద్యమాలు చేపట్టాలని నరేందర్ బీసీ నేతలకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మెరుగు జల బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్యాల దేవయ్య జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా బీసీ నేతలు అంబాటి సంతోష్ కనపర్తి సుధాకర్ ఉయ్యాల భూమయ్య గౌడ్ సీహెచ్.రామస్వామి గౌడ్ కుంభం రవి ముదాం తిరుపతి బుర్గుపెల్లి రామస్వామి మొగిలోజు సత్యం ఎట్టెం సాయికృష్ణ నాగరాజు మ్యాన రాజేష్ అన్నారపు ఇస్తారి దూడం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఎస్సై పై వేటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



వినాయక నిమజ్జనం సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై ఎస్పీ రాజేష్? చంద్ర కొరడా ఝులిపించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన రాజంపేట ఎస్సై దత్తాద్రి గౌడ్?ను వేటు వేశారు. ఆయనను ఏఆర్ హెడ్ క్వార్టర్స్?కు అటాచ్ చేయడంతో పాటు విధుల్లో అలసత్వం ప్రదర్శించిన ఇద్దరు హొంగార్డులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో గణేశ్? నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రల్లో డీజేలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. డీజేలు పెడితే వాటిని సీజ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. అయినా పలు ప్రాంతాల్లో డీజేలు ఏర్పాటు చేశారు. అలాగే రాజంపేటలో కూడా పలువురు యువకులు డీజేలు ఏర్పాటు చేయగా వాటిని నిరోధించడంలో ఎస్సై నిర్లక్ష్యం వహించినట్లుగా ఉన్నతాధికారులకు సమాచారం అందింది.
ఈ క్రమంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణంగా ఎస్సై దత్తాద్రి గౌడ్?ను ఏఆర్ హెడ్ క్వార్టర్స్?కు అటాచ్ చేస్తూ ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్?లో ఉన్న ఎస్సై రాజుకు రాజంపేటకు అటాచ్ చేశారు. దేవునిపల్లి పోలీస్?స్టేషన్లో పనిచేస్తున్న హొంగార్డు మొగులయ్యను ఎస్పీ సస్పెండ్ చేశారు. గతనెల 25 నుండి ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరుగా ఉంటూ రాజకీయ కార్యకలాపాల్లో స్వయంగా పాల్గొంటున్నారని అందిన నివేదిక ఆధారంగా మొగులయ్యను సస్పెండ్ చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే కామారెడ్డి గణేశ్? నిమజ్జన సమయంలో హొంగార్డు సత్యనారాయణ బందోబస్తు డ్యూటీకి నియమించారు. అయితే ఆయన విధులకు గైర్హాజరు అయ్యారని వచ్చిన నివేదిక ఆధారంగా సత్యనారాయణను విధుల నుండి సస్పెండ్ చేయడం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా.. విధులకు గైర్హాజరైనా.. శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా ప్రతిఒక్కరూ విధులు నిర్వహించాలని పోలీసులకు సూచించారు.

# ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తేవాలి

### న్యాయవాదుల పై దాడులు చేసిన వారిని శిక్షించాలి

### బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హైదరాబాద్ మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు అడ్వకేట్ సురేష్ బాబు ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు జహంగీర్ అలీ లపై ఇటీవల కొందరు గూండాలు జరిపిన దాడిని బుధవారం వేములవాడ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ దాడులకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయ వాదులకు రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి, వెంటనే అమలు చేయాలని, దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్ న్యాయవాదులు గుడిసె సదానందం, రేగుల దేవేందర్, పిట్టల మనోహర్ పెంట రాజు కమటం అంజయ్య, కొడిమ్యాల పురుషోత్తం పర్లపల్లి అంజయ్య, నక్క దివాకర్, పంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, బీమా మహేష్ బాబు, జనార్ధన్, గుడిపల్లి మహేష్, కనికరపు శ్రీనివాస్ వడ్లకొండ శ్రీకాంత్ పొత్తూరు మల్లేశం మారు ముఖం అనిల్ కుమార్ తాహెర్ పాషా హనుమంత రెడ్డి, హరికృష్ణ మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ సుజాత సరిత నయిమా నాసారి పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారు

## మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఈ ఫార్ములా కాదు,యూరియా ఫార్ములా ఏందో చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. హై కోర్ట్ ఆర్డర్ తో గ్రూప్ 1 పార్ములా తేలిపోయిందని,కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలను ఇబ్బంది పెడుతున్నరని చెప్పారు. రెండేళ్లుగా ఇచ్చిన హామీలు పక్కన పెట్టి రకరకాల సమస్యలు సృష్టిస్తున్నారని,కరెంట్, కాళేశ్వరం మీద కమిషన్ లు, ట్యాపింగ్ కేసు ప్రతిదీ అబద్ధం అని తేలిపోయిందని చెప్పారు. ఆ ఫార్ములా,ఈ ఫార్ములా అని మళ్లీ కాలయాపన మొదలు పెట్టారని,గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఏ ప్రభుత్వమైనా బాద్యతతో కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వ ఆదాయ వ్యయాల బాధ్యత నిరంతర ప్రక్రియ అని, ఈ ఫార్ములా విషయంలో మీ జ్ఞానం ఏమిటో ప్రజలకు అర్థమైందని తెలిపారు. ఈ కేసులో వాళ్ళతో మిలాకత్ అయి డ్రామాలు చేస్తున్నారని, గ్రూప్1 విషయంలో మీ డ్రామాలు బయటపడ్డాయని చెప్పారు. కేసులు పెట్టాల్సి వస్తే ఈ రెండేళ్ల పాలనలో మిమ్మల్ని వంద సార్లు జైళ్ల పెట్టొచ్చని,ప్రజలను చేసిన మోసానికి,వాళ్ళు ఎంత ఆవేశంగా ఉన్నారో చూస్తలేవా అని ప్రశ్నించారు. మీడియాలో స్పేస్ అక్యుపై తప్ప.. ప్రజల మనసుల్లో స్పేస్ ఆక్యుపై చేయలేవని, రాష్ట్రంలో రైతులు, మహిళలు ఎట్లా శాపనార్థాలు పెడుతున్నారో, యువత ఎంత కోపంగా ఉన్నారో చూస్తున్నామని చెప్పారు. కేసీఆర్ ను తిట్టడం,కేసులు పెడతాననడం, ఇక ఈ చిల్లర మాటలు బంద్ చేయాలని,నీ డైవర్సన్ ఫార్ములానే పనికిమాలిందని అర్థమైందని తెలిపారు. రైతులు ఒకపక్క యూరియా కొరకు పడిగాపులు కాస్తున్నారని,వాళ్ల శాపనార్థలు ఉరికనే పోవని,వాళ్ళ దృష్టిలో ఎప్పటికి ద్రోహిగానే మిగిలిపోతావని చెప్పారు. కాళేశ్వరం కేసును సిబిఐ కి అప్పగించడంతోనే మోడీతో నీ బంధం బహిరంగమైందని, మోడీ తో నీ చోటబాయ్ బడే బాయ్ బంధం బయటపడిందని జగదీష్ రెడ్డి అన్నారు.



# మంత్రి ఉత్తమ్ సహకారంతో వేగంగా అబివృద్ధి పనులు

**నీలగిరి వార్త పాలకవీడు**

పాలకీడు మండలంలోని శూన్యపహాడ్ గ్రామంలోమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎస్డీఫ్ నిధుల నుంచి మంజూరైన 5 లక్షల రూపాయల సీసీ ,డ్రెయిన్,రొడ్డు పనులకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమావత్ నీమా నాయక్ స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఇట్టి పనులకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీక్య మాజీ ఉప సర్పంచ్ శ్రీను గ్రామ పార్టీ అధ్యక్షులు కేశ్య నాయక్ ఉప అధ్యక్షులు అబ్రహం సీనియర్ నాయకులు గొల్య ,నంద ,బొడ్యస్వామి ,రతన్ సింగ్ మీట్య,చందర్ సింగ్,శ్రీను,శక్రు కేస్య,అర్జున్,నవీన్,ధ సృ ,దేవ సైదా చిట్టిబాబు,హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను కొండమల్లేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రజక సహకార సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నేతలు, ఐలమ్మ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రమటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మఅని, హక్కుల కోసం కొట్లాడే వారికి వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, ఐలమ్మ చరిత్ర నేటితరం మహిళలకు దిక్సూచి అని, ఆమెను గుర్తు చేస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, పీఏపల్లి మాజీ వైస్ ఎంపీపీఅర్వపల్లి సరిత నర్సింహా, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు రామావత్ లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ జగన్, మాల్ మార్కెట్ డైరెక్టర్ కె. వెంకటేష్, అందుగులలింగయ్య, బిజెపి మండల అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్, శాలివాహన సంఘం నాయకులు ఎరుకొండ రాము, వరికుప్పల శ్రీను, వస్కుల శ్రీను, రజక సంఘం అధ్యక్షులు భూతరాజు సైదులు, గౌరవఅధ్యక్షులు భూతరాజు సత్తయ్య స్వామి, ఉపాధ్యక్షులు భూతరాజు దాసు, ప్రధాన కార్యదర్శి భూతరాజు రాజు, భూతరాజు యాదయ్య, శ్రీను, సైదులు, ఆంజనేయులు, నరసింహా, అంజన్ కుమార్, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ గణేష్ నిమజ్జనం లో జరిగిన సంఘటన యాదృచ్ఛికమే

## ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదు

## పోలీసుల మనస్సును నొప్పించి ఉంటే క్షమించండి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో జరిగే అనేక ధార్మిక ర్యాలీలు ఉత్సవాలలో పోలీసులు పూర్తి సహకారం అందిస్తున్నారని ముఖ్యంగా దేవరకొండ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలలో పోలీసులు అందిస్తున్న చేస్తున్న సేవలు వెలకట్టలేని వని దేవరకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు.

ఇటీవల దేవరకొండ లో జరిగిన గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో జరిగిన యాదృచ్ఛికమే తప్ప ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని,ఎవర్ని ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశం కాదు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదేళ్ల వెంకటేశ్వర్లు అన్నారు .దేవరకొండ పట్టణంలో శ్రీ వాసవి కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు . గణేష్ శోభాయాత్ర సందర్భంగా మీనాక్షి హొటల్ చౌరస్తాలో జరిగిన సంఘటన యాదృచ్ఛికమే తప్ప ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని కొందరు.ఆ సంఘటన వక్రీకరించటం బాధాకరమన్నారు.స్థానిక పోలీస్ అధికారుల సైతం శోభాయాత్ర నిర్వహణకు మరియు ఆర్యవైశ్య సంఘానికి పూర్తి సహాయ సహకారాలు అందించారాని అన్నారు.స్థానికంగా జరిగిన ఆ సంఘటన స్థానిక పోలీస్ అధికారుల మనసు నొచ్చుకుంటే క్షమాపణ కోరుతున్నట్టు ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు ,సంఘం కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, సంగం కోశాధికారి కొత్త సుబ్బారావు, సాంస్కృతిక కార్యదర్శి నీలా సంజీవ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



# తీరని యూరియా కష్టాలు మునగాల మండల కేంద్రంలో బారులు దీరిన రైతులు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త సెప్టెంబర్ 10**

మునగాల:మండలంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ప్రతి సీజన్ కి 5 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రావడంతో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మండల కేంద్రంలోని గ్రోమోర్ ఫెస్ట్ లైజర్ దుకాణానికి బుధవారం సుమారు 11 వందల బస్తాల యూరియా రావడంతో రైతులు ఆధార్ కార్డులు తీసుకొని గంటల తరబడి క్యూలో నిలబడ్డారు.ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున మాత్రమే ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా తాము నాట్లు వేసి నెల రోజులు అవుతుందని యూరియా అందకపోవడంతో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



# ఘనంగా చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి..

## వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 10**

మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామంలో బుధవారం చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి సిపిఎం పార్టీనాయకులు పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మెరిసే విప్లవ ధ్రువతార దొరల పెత్తనాన్ని ఎదిరించి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత చాకలి ఐలమ్మ అని సాయిధ పోరాటానికి ఆమె భూ సమస్య వేదికయింది.తొలి భూపోరాటానికి నాంది పలికిందని. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించిందని అన్నారు.అలాగే ఆమె చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు దారి చూపుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీసీ సంఘం జిల్లాఅధ్యక్షులు పొనుగోటి రంగా, వ్యవసాయకార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య,విహెచ్పిఎస్ జిల్లాఅధికారప్రతినిధి పేరెల్లి బాబు, సిఐటియు జిల్లాసహాయకార్యదర్శి గంటా వెంకటేష్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్, సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు, మాతంగి తిరపయ్య, గండు సురేష్, గండు వెంకటేశ్వర్లు, పేరెల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ రాములు నాయక్ అమరజీవి సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

పేదల డాక్టర్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన డాక్టర్ రాములు నాయక్ మరణం ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు . బుధవారం ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు వారు విచ్చేసి డాక్టర్ రాములు నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు నాయక్ భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన వైద్య సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఒక డాక్టర్ గా తన వృత్తిని వృత్తిగా చూస్తూ ఎప్పటికప్పుడు వైద్యం అందిస్తూ అటు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటు ప్రైవేటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి వైద్యో నారాయణగా నిలిచారని తెలిపారు. ఎంత కాలం పని పనిచేశామన్నది ముఖ్యం కాదని పది కాలాలపాటు గుర్తుండే విధంగా బడుగు బలహీన వర్గాల కోసం తన వృత్తి కొనసాగించాలని తెలిపారు. ధర్మపరంగా స్వచ్ఛందంగా ఆయన పనిచేసిన తీరు నేడు ఎందరో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాములు నాయక్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ దూదిపాల వేణు రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డాక్టర్ రాములు నాయక్ జ్ఞాపకార్థంగా మెరిట్ సాధించిన పేద విద్యార్థులకు ఆయన పేరిట అవార్డులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ ,మాజీ ఎంపీపీ నల్లగాస్ జాన్ యాదవ్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, డాక్టర్ ఆంజనేయులు, జయప్రకాశ్ నారాయణ , కోర్ర రామ్ సింగ్ నజీర్ అహ్మద్ ఎండి యూనుస్ ముత్యాల సర్వయ్య ,హనుమంతు వెంకటేష్ గౌడ్ , శిరం దాసు కృష్ణయ్య, గుంజ రేణుక, పొన్నబోయిన సైదులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తామని దేవరకొండ లయన్స్ క్లబ్ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు.

లయన్స్ క్లబ్ అఫ్ మిత్ర దేవరకొండ అధ్యక్షులు లయన్ ఇడెం రాములు , జిల్లా ట్రైబల్ హెల్త్ క్యాంపు చైర్మన్ ఎం జె ఎఫ్ డాక్టర్ పి జె శాంసన్ ఆధ్వర్యంలో బుధవారం బండమీది తండా లో ఉచిత కంటి వైద్య శిబిరం మరియు మధుమేహ (షుగర్ ) పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా 85 మంది కంటి, మధుమేహ (షుగర్) పరీక్షలు చేయించు కున్నారు. 16మందికి కంటి ఆపరేషన్ చేయించాలని కంటి డాక్టర్ హరి నాయక్ తెలిపారు. ఆపరేషన్ లు వచ్చే బుధవారం చేయుటకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు .ఇట్టి కార్యక్రమం లో మిత క్లబ్ కార్యదర్శి లయన్ మాకం చంద్రమౌళి, డీసీ ఎంజేఎఫ్ లయన్ పగిడిమర్రి రఘురాములు సామజిక కార్యకర్త ముషిని అంజన్ గ్రామ మాజీ సర్పంచ్ రామావత్ సీత్యానాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ముగిసిన టీ వై జె ఎఫ్ రాష్ట్ర మహాసభలు

## ప్రతి టీ వై జె ఎఫ్ కుటుంబ సభ్యుల్ని కంటికి రెప్పలా కాపాడుతా: రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు

## నల్గొండ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి బందన కంటి శంకర్, ఉపాధ్యక్షులుగా పుట్టల మధు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 10**

హైదరాబాద్లో కాప్రా సర్కిల్లో నీ టీ వై జె ఎఫ్ కార్యాలయంలో డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర సమావేశం నిర్వహించ జరిగింది. ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ అన్ని జిల్లాల అధ్యక్షులను రాష్ట్రజనరల్ సెక్రెటరీగా శెట్టి వెంకటేష్ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జితేందర్ రావు మాట్లాడుతూ ఎల్లవేళలా యూనియన్ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నల్గొండ జిల్లా అధ్యక్షులుగా బందన కంటి శంకర్, ఉపాధ్యక్షులుగా, పుట్టల మధుని ఎన్నుకున్నారు. ఈ నియామకం జరిపినందుకు రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, అన్ని జిల్లాల అధ్యక్షులు మండలాధ్యక్షులు తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు పాల్గొన్నారు





# జిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులకు జిల్లాకలెక్టర్ కార్యాలయంలో ఘన సన్మానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 10**



మునగాల: మండలపరిధిలోని మునగాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బుర్ర సైదయ్య గౌడ్, జగన్నాధపురం ప్రాథమిక కొన్నంత పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్న వక్కవంతుల భరత్ బాబు, ఎం.పీ.పీఎస్.బరాఖాత్ గూడెం, నర్సిరెడ్డి, లు 2025 విద్యా సంవత్సరానికి జిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డులువచ్చిన సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డ గ్రహీతలకు సన్మానకార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్,విద్యాశాఖ అధికారి అశోక్, చే ఘన సన్మానం జరిగింది, ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ అవార్డు మాపై ఎంతో బాధ్యతను పెంచిందని, ఇంకా నిబద్ధతగా పనిచేయడానికి పాఠశాలల అభివృద్ధికి సామాజిక సేవకు మా వంతు సహాయపడతామని ఈ సందర్భంగా వారుతెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి పీడతల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పప్పుల వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా చేపట్టిన భూ నిర్వాసితులు సంఘీభావం తెలిపిన సిపిఎం నాయకులు

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 10:**

త్రిబుల్ ఆర్ రోడ్డు మాకు వద్దు– మా భూములు మాకు కావాలని త్రిబుల్ ఆర్ రోడ్డు లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు బుధవారం గట్టుపల్ మండల కేంద్రంలో ని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. వీరికి సంఘీభావం తెలిపిన సిపిఎం నాయకులు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ మాట్లాడుతూ...త్రిబుల్ ఆర్ రోడ్ వల్ల సారవంతమైన భూములు రైతులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ త్రిబుల్ ఆర్ రోడ్ వేస్తే, భూమికి భూమి ఇవ్వాలని, ఓపెన్ వాల్యూవేషన్ మీద నాలుగు రెట్లు పెంచి ఇవ్వాలన్నారు. ఇతర జిల్లాల్లో మహబూబ్ నగర్, కల్వకుర్తి ప్రాంతాలలో రైతులకు ఎకరానికి 80 నుండి 90 లక్షల దాకా కొంతమంది రైతులకు ఇచ్చారని, మరికొందరికి కోటి రూపాయల వరకు కూడా ఇచ్చారని ఆ రకంగా త్రిబుల్ ఆర్ రోడ్ వల్ల రైతులకు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు తెలవకుండా అలైన్మెంట్ రూపొందించిన అలైన్మెంట్ రద్దు చేయాలని, నామాపురం, తేరటుపల్లి, వెల్మకన్నె రైతుల ఆమోదం లేకుండా అలైన్మెంట్ రూపొందించడం సరైనది కాదన్నారు.భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, అచ్చిన శ్రీనివాస్, పగిళ్ల శ్రీనివాస్,, వల్లూరి శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ గట్టుపల్ మండల అధ్యక్షులు టి. శంకర్,ఇడెం కైలాసం,బిఆర్ ఎస్ నాయకులుబాలం శ్రీను, అయిత రాజు హనుమంతు,సిపిఎం నాయకులు బండ లింగయ్య, పగిళ్లనరసింహ, విశ్వనాథ చారి, పెద్దగాని నరసింహ, హనుమంతు, పగిళ్ల శంకర్, శాయిబాబా, శంకర్, హరి, నరేష్, చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# జగన్నాధపురం సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో చాకలిఐలమ్మ 40 వ వర్ధంతి

### చాకలి ఐలమ్మ త్యాగాలను,నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీసభ్యులు షేక్ సైదా

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 10**

మునగాల:మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలిఐలమ్మ 40 వర్ధంతి ఘనంగానిర్వహించడం జరిగినది.

ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీజిల్లా కమిటీసభ్యులు షేక్ సైదా మాట్లాడుతూ, నేటి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భూమి బుట్టి ముక్తి కోసం జరుగుతున్న మహ తర మైన వీర తెలంగాణ విప్లవ సాయుధ పోరాటాన్ని రగిలించిన అగ్నికణకం చాకలి ఐలమ్మ అని ఆమె సూక్తితో సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమాలు తీవ్రతలు చేయాలని సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు షేక్ సైదా పిలుపునిచ్చారు. ఈరోజు ఐలమ్మ గారి 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ. పార్టీ మండల కమిటీ సభ్యులు వెంపటి వీరబ్రహ్మం. ఐద్వా మండల కమిటీ సభ్యురాలు వెంపటి మైసమ్మ. సిపిఎం గ్రామశాఖా కార్యదర్శులు భూతం వెంకన్న. దైద సైదులు.పార్టీ సభ్యులు కోడి వెంకన్న. వెంపటి వెంకన్న. వెంపటి వెంకలు. బొల్లం పుల్లయ్య. బొల్లం ఉపేందర్. కాగితాల నాగమణి. దొడ్డి సుభద్ర.బొల్లం శ్రీదేవి. షేక్ కాజా. బొల్లం పద్మ. తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీటీసీ - జడ్పిటిసి ఓటర్ తుది జాబితా విడుదల చేసిన ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 10**

మునగాల:మండలకేంద్రంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ, జడ్పిటిసి తుది ఓటరు జాబితా ప్రచురించామని ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న స్థానిక ఎన్నికల కోసం ఎంపీటీసీ, జడ్పిటిసి పోలింగ్ స్టేషన్లను తుది జాబితా ఎంపీడీవో కార్యాలయంలో ప్రచురించామన్నారు.మండలంలో మొత్తం ఓటరు జాబితా(36394) ఇందులో స్త్రీ ఓటర్ జాబితా (18699) పురుషులు(17695) ఓటరు ఉన్నారని. అలాగే ఎంపీటీసీ స్థానాలు(13) జడ్పిటిసి స్థానం (1) తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరేష్, పి ఆర్ ఏ ఈ వసంత, ఏపీవో, శైలజ, మునగాల పంచాయతి సెక్రటరీ టి చంద్రశేఖర్, టైపిస్ట్ కమర్ సుల్తానా, జూనియర్ అసిస్టెంట్ జూపూడి కిరణ్, కంప్యూటర్ ఆపరేటర్ మెలుగూరి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా బయ్యారపు శ్రీదేవి

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా హుజూర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్న బయ్యారపు శ్రీదేవి ఎంపికయ్యారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్,డీఈవో అశోక్ చేతుల మీదుగా ఆమెబ్అవార్డు అందుకున్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో ఆమెకు ఈ వార్డును అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఇంగ్లీష్ పట్ల అభిరుచిని పెంచుతూ వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని,వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసినందుకు దక్కిన గౌరవంగా భావిస్తారని తెలిపారు.



# ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవం సందర్భంగా ఆత్మహత్యల నిరోధం కోసం వర్క్ షాప్"

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మెంటల్ హెల్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ డాక్టర్ ప్రవీణ్ కుమార్ సైకాలజిస్ట్ పున్నంచందర్ ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ సాధారణ వైద్యశాల లోని మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని నర్సింగ్ కళాశాల విద్యార్థులకు యువతలో ఆత్మహత్యల నిరోధం కోసం వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మెంటల్ హెల్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ డాక్టర్ బి ప్రవీణ్ కుమార్ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్ లు హాజరై మాట్లాడినారు. చెంజింగ్ ది నరేటివ్ ఆన్ సూసైడ్ అనే థీమ్ ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రకటించి సమాజంలో ఆత్మహత్యల పై మాట్లాడడాన్ని వీటి పట్ల వ్యక్తుల్లో ఉన్న కలంక భావనను స్టిగ్మాను పోడగొట్టి స్వేచ్ఛగా అందరు వీటిపై మాట్లాడడం ద్వారా ఆత్మహత్యల నివారణను ప్రోత్సహించడం కోసం అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటు చేయాలని పిలుపు నివ్వడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా యువతలో మానసిక ఒత్తిడి రోజు రోజుకు పెరిగి ఆత్మహత్యల పెరుగుతున్నాయని అన్నారు మానసిక ఒత్తిడి నుండి బయటపడే మార్గాలను గురించి ఆత్మహత్య నివారణ పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆత్మహత్యలకు ముందుగానే వ్యక్తుల్ని కాపాడే విధానాలను గురించి వర్క్ షాప్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోస్టర్ ప్రజెంటేషన్ ల ద్వారా విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ బి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు కుటుంబ సభ్యులు స్నేహితులు వారి సంభందీకులలో వచ్చే ప్రవర్తన మార్పులు అవసరమైన సందర్భంలో సైకియాట్రిస్ట్ లను కలసి కౌన్సిలింగ్,మందులు ఇప్పించి ఆత్మహత్య ఆలోచనల నుండి బయటకు తీయాలని కోరారు సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ మాటడుతూ వృత్తిలో భాగంగా ప్రతి నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్యల నివారణకోసం ప్రజల్లో చైతన్యం నింపేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ను కల్గి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సి.అనురాధ, లెక్చరర్స్ సుజాత, స్వప్న అరుణ, అరుణ కుమారి, గ్లోరి సంధ్యారాణి హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అల్వాల ఈశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తీసిన గుంతలను వెంటనే పూడ్చాలి - కొత్త రోడ్లు వేయాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలో ఉన్న96 డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలందరికీ పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారు సూర్యాపేట పట్టణంలోని96 డబల్ బెడ్ రూమ్ ఇల్లు మిగిలి ఉన్నాయని వాటిని అర్హులైన పేదలందరికీ పంపిణీ చేయాలని కోరారు. సూర్యాపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కొత్తగా వేసిన రోడ్లన్నీ సైతం వదలకుండా ఇస్టానుసారం రోడ్లను పగలగొట్టి పైపులు వేసిన గుత్తేదారులు దానిపై కొత్త రోడ్డు వేయకుండా వెళ్లిపోయారని అన్నారు. తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పగలగొట్టిన రోడ్లను పునర్నిర్మాణం చేయాలన్నారు. 9వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్ మంజూరు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జాంగిర్, మామిడి సుందరయ్య, షేక్ సైదులు, పిట్టల రాణి, మల్లయ్య, జానకి రాములు, వట్టె ఎర్రయ్య, కప్పల సత్యం, బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# జిప్సీ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...**

కోదాడ వాస్తవ్యులు కీర్తిశేషులు భోగిరెడ్డి వెంకటరత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు ఉదయశంకర శ్రీనివాస రెడ్డి లక్ష్మి శ్రీరాణి దంపతుల ఆర్థిక సౌజన్యతో జిప్స్ అనాధాశ్రమంలో సామాజిక కార్యకర్త ఆకుల రాము ముఖ్య అతిదిగా హాజరై అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించినారు ప్రార్థన చేసే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆదరించాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ధన్పాల్ చిన్ని పిల్లలు పాల్గొన్నారు



# విప్లవ నారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**నీలగిరి వార్త పాలకీడు**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట విప్లవనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు..... ఈ సందర్భంగా పూలమాలలు వేసిన అనంతరం వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్, పెరుమల్ల సతీష్ ,.రజక సంఘ రాష్ట్ర పొలిట్ బీరో సభ్యులు చిలకరాజు శ్రీను పాల్గొని భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన అసమాన పోరాటాలు నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని విసునూరు రామచంద్రారెడ్డి, చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాడు సంఘం ఇచ్చిన పిలుపును అందుకొని చేసిన పోరాట ఫలితంగా కౌలు రైతాంగానికి ఎంతో లాభం చేకూరిందని ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వల్ల పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర సాయిధ పోరాట యోధులదని అన్నారు కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొదమగుండ్ల నగేష్ ఇంజమూరి వెంకటయ్య. నాగేంద్ర బాబు .అమరారపు పున్నయ్య .బత్తిని శ్రీనివాస్. జీలకర. రామస్వామి. తక్కెళ్ళ నాగార్జున మరియదాసు పాల్గొన్నారు



# అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మధిర నియోజకవర్గంలోని 5 మండలాల్లో పైలెట్ ప్రజావాణి అమలుకు చర్యలు

మండల స్థాయిలో ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు స్వీకరణ

ప్రతి దరఖాస్తుకు తీసుకున్న చర్యలపై 30 రోజులలో రిపోర్ట్ అందించాలి

ప్రతి నెల మండల స్థాయిలో పైలెట్ ప్రజావాణి దరఖాస్తులపై పబ్లిక్ హియరింగ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్10:**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక టి.టి.డి.సి. మీటింగ్ హాల్ లో మధిర నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో చేపట్టనున్న పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై బుధవారం అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన పైలెట్ ప్రజావాణి కార్యక్రమం తరహాలో మధిర నియోజకవర్గం పరిధిలోని 5 మండలాలలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. పైలెట్ ప్రజావాణి కార్యక్రమం అమలులో అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సానుకూలంగా ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని, మనం చేయలేని దరఖాస్తులకు తప్పనిసరిగా కారణాలు తెలియజేస్తూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలోనే ప్రజలకు సమస్యలు పరిష్కారం కావాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఐ.ఫ్.సి. (ఇన్ఫర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్) ద్వారా దరఖాస్తులు తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పైలెట్ ప్రజావాణి కార్యక్రమం క్రింద మండల కేంద్రంలోని ఐ.ఎఫ్.సి. సెంటర్ లో సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి రశీదు అందించడం జరుగుతుందని, ఆన్ లైన్ ద్వారా కూడా



దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఐఎఫ్సి సెంటర్ ద్వారా దరఖాస్తుల స్థితిగతులను కూడా తెలుసుకోవచ్చని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో దరఖాస్తుల స్టేటస్ సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు. ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు సంబంధిత అధికారులకు పైలెట్ ఐటీ సిస్టం ద్వారా చేరుతాయని అన్నారు. ప్రతి నెల మండల స్థాయిలో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ప్రజావాణి దరఖాస్తుల స్థితిగతులపై వచ్చే ఫిర్యాదులకు వెంటనే సంబంధిత అధికారులు సమాధానం చెబుతారని, మండల స్థాయి అధికారులంతా పబ్లిక్ హియరింగ్ కు హాజరు అవుతారని తెలిపారు. పైలట్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత అధికారులు 30 రోజులలో రిపోర్టు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, ఎస్.ఓ.పి. లపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సఫర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, మధిర నియోజకవర్గ 5 మండలాల అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కరీనా, శ్రీహర్ష, అఖిల్ సూర్య, రైతు స్వరాజ్య వేదిక, కిసాన్ మిత్ర, ఏఎస్ డిఎస్, జాగృతి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఉర్సు కరీమాబాద్ రంగలీల మైదానం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే దేవాదాయ పర్యావరణ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ను వరంగల్ క్యాంప్ కార్యాలయంలో వరంగల్ ఉర్సు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అక్టోబర్ 2న జరిగే దసరా ఉత్సవాల్లో భాగంగా రావణాసుర వద ఏర్పాట్లకు కావలసిన ఏర్పాట్లు కొరకు కమిటీ సభ్యులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి దక్షిణ భారతంలోనే ప్రసిద్ధిగాంచిన వరంగల్ ఉర్సు కరీమాబాద్ రావణాసుర వద కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల పూర్తి సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు నాగపురి సంజయ్ బాబు, మేడిద మధుసూదన్, గోనె రాంప్రసాద్, బత్తిని అఖిల్, కత్తెరశాల వేణుగోపాల్, దామే ర కొండ వెంకన్న, పూజారి అజయ్, బొల్లం మధు, పొగాకు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## రావణవద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తాం రంగసాయిపేట దసరా సమితి

అధ్యక్ష కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రంగసాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో అక్టోబర్ 2వ తేదీ విజయదశమి పండుగ రోజున రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అన్నారు.

బుధవారం రోజున రంగసాయిపేట కాంక్ష కన్వెన్షన్ హాల్ నందు దసరా ఉత్సవ సమితి సమావేశము అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ రంగసాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో గత 42 సంవత్సరములుగా ఈ రావణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే అక్టోబర్ రెండవ తేదీ దసరా పండుగ రోజున రావణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు మొదలు పెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ పరంగా ప్రభుత్వపరంగా ఏర్పాట్లు చేయడానికి గాను రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండ సురేఖ మురళీధర్ రావు, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి గార్లతో పాటు జిల్లా కలెక్టర్, కమిషనర్, ఇతర సంబంధిత అధికారులు అందరినీ కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ రోజున నిర్వహించే ఈ రావణ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవ సమితి ప్రతినిధులందరూ కూడా విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పరికిపండ్ల రాజేశ్వర్ రావు, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, వలుపదాసు రాజశేఖర్, కోశాధికారి కొక్కొండ భాస్కర్, కార్యదర్శులు కంచ రమేష్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, పస్తం బిక్షపతి, వంగరి శ్రీనివాస్, కత్తెరపల్లి వేణు, ముఖ్య సలహాదారులు బివి రామకృష్ణ ప్రసాద్, చిమ్మని చంద్రమౌళి, కమిటీ సభ్యులు బక్కి వంశీ, గుండు నవీన్ కుమార్, దేవునూరి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఖబడ్దార్!!

మొన్న శ్రీలంక
నిన్న బంగ్లాదేశ్
నేడు నేపాల్
పాలకుల్లారా ఖబర్దార్!

జలగల్లాగాజి
కుక్కల్లాగాజి
నక్కల్లాగాజి
పందువలె పీక్కు తింటున్నరు

దోచుకున్నది చాలు
దాచుకున్నది చాలు
దోచి పెడుతున్నది చాలు
అవినీతి పాలకుల్లారా ఖబడ్దార్!

అధికారం ఉందని
అహంకారం మాదేనని
ఎదురు చెప్పేవాడే లేడని
వీర్ర వీగినది చాలు
పెట్రేగిపోయినది చాలు
నియంతృత్వ పాలకుల్లారా ఖబడ్దార్!

ఆ దేశం ఈ దేశం
ఏ దేశమైనా ఒకటే
గడ్డి తింటున్న పాలకులు
ఎవడైతేనేమి
దిక్కుమాలిన పాలకుల్లారా ఖబడ్దార్!

నినదించక తప్పదు
ఎదిరించక తప్పదు
తిరగబడితే మాడి మసైపోతరు
నీచ నికృష్ట పాలకుల్లారా ఖబడ్దార్!

ప్రశ్నిస్తే కమ్యూనిస్టులంటారు
అవినీతిని నిగ్గదీస్తే నక్సలైట్లు అంటారు
దోపిడీని ఎదుర్కొంటే మావోయిస్టులు అంటారు
మానవత్వం లేని రాక్షస పాలకుల్లారా ఖబడ్దార్!!

- కట్టెకోల చిన నరసయ్య
9951260316
(నేపాల్ ప్రజా వ్యతిరేక పాలకవర్గాలపై ఆ దేశ ప్రజల తిరుగుబాటుకు స్పందన.....)

## 42వ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు వెంటనే పనులను ప్రారంభించుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు బుధవారం రోజున ఓసిటీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కొండా సురేఖ 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ తో కలిసి 34 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసినారు.

ఈ సందర్భంగా కొండా సురేఖ"లి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వలన నెరవేరుతుందని అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. 42వ డివిజన్లో అర్హులైన మిగతా లబ్ధిదారులకు త్వరలోనే మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు. 42వ డివిజన్ కార్పొరేటర్, డివిజన్ ఇందిరమ్మ కమిటీ చైర్ పర్సన్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మా 42 వడివిజన్లో సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వారు ఇంకా చాలామంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మంత్రి కొండా సురేఖని కోరారు. వెంటనే స్పందించి మంజూరు చేస్తానని కొండ సురేఖ హామీ ఇచ్చినందున మా డివిజన్ ప్రజలందరి తరఫున కొండా సురేఖకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారని గుండు చందన పూర్ణచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్" డివిజన్ అధికారి ఆరోగ్యం,డివిజన్ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎలుగు సాంబేశం, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరితలి లతో పాటు డివిజన్ నాయకులు బొలుగొడ్డు అనిల్, పాలకుర్తి సుమన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## వాతావరణ కాలుష్య నివారణకు చెట్ల మొక్కలు పెంపకం తప్పనిసరి

- 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వాతావరణ కాలుష్య నివారణకు చెట్ల మొక్కలు ఎంతో ఉపయోగపడుతుందని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు బుధవారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో వరంగల్ మహానగర పాలక సంస్థ హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో 400 మొక్కలను ప్రజలకు కార్పొరేటర్ మరుపల్ల రవి పంపిణీ చేశారు మన ఇంటి పరిసరాలలో పూల మొక్కలు పండ్ల మొక్కలను నాటి సంరక్షించినచో మన ఇంటి అవసరాలతో పాటు చిన్నగా వ్యాపారం చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు మనం నాటిన మొక్కలు సంరక్షించిన తర్వాత అవి పెద్దగా అయిన తర్వాత పరిసరాలు అన్నియు పచ్చదనంతో నిండి ఉండి స్వచ్ఛమైన గాలి మనకు లభిస్తున్నందున ప్రజలు ఆరోగ్యంగా జీవించుతారన్నారు. మొక్కలను తీసుకెళ్లినవారు సంరక్షించుకోవాల్సిన బాధ్యత వారిదేనన్నారు ఈ మొక్కల పంపిణీ కార్యక్రమంలో నాయకులు మరుపల్ల గౌతమ్ గుడిమల్ల రవి చే రాల రమేష్ సాధుల సుభద్ర మరుపల్ల ఏలేంద్ర అన్న జయ మరుపల్ల అనూష గుడిమల్ల కవిత గబ్బెట సౌందర్యలు ఉన్నారు.



## ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు."

కోడిమాల శ్రీనివాసరావు, ఏ. బుజంధర్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి సైకాలజిస్ట్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత లక్ష్యం వైపు పయనిస్తూ కొన్ని అనివార్య కారణాలవల్ల లక్ష్యాన్ని సాధించలేకనప్పుడు ఆత్మహత్యలే శరణ్యమని అనుకొని ఆత్మహత్య చేసుకుంటున్నారు ఇది చాలా దారుణం ఆత్మహత్యలు సమస్యకు ఎప్పుడు పరిష్కారం కాదని ఇంకా తనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు, ఇతరులకు హాని కలుగుతుందని దయచేసి ఎవ్వరు ఆత్మహత్య చేసుకోవద్దని లక్ష్యం నెరవేరు నప్పుడు ఎప్పుడూ ప్లాన్ "బి "సిద్ధంగా ఉండాలని ఇంకా ఎన్నో ప్రత్నామ్యాయ అవకాశాలు మనకు ఈ సమాజం అందిస్తుందని దీని గ్రయించి జీవితంపై ఆశావాదం దృక్పథంతో ముందుకు సాగాలని దీనికి కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్,ఆత్మీయుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు .అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువత చాలా సున్నిత మనస్కులు ఉంటున్నారని చిన్న చిన్న సమస్యలను ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాడుతున్నారని ప్రతి సంవత్సరము ఇండియాలో లక్షకు పైగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇందులో అధిక భాగం యువతే ఉన్నారని ఇది చాలా ఆందోళనకరమైన విషమని తెలియజేస్తూ విద్యార్థులను సంఘటితపరిచి ఆశావాద దృక్పథం పై అవగాహన కార్యక్రమాలు, జీవితం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రముఖ మానసికవేత్తలతోని శిక్షణ ఇప్పించి తద్వారా వాలంటీర్లు తమ యొక్క మిత్రులకు, పెద్దలకు అందరికీ అవగాహన కలిగించాలని వాలంటీలను కోరారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ అనిత ,అధ్యాపకురాలు దేశ బోయిన స్వప్న , డాక్టర్ శ్రీధర్, జి శ్రీనివాస్ వాలంటీర్లు చెయాంక్ ,సిద్ధు, చిరంజీవి, రాజ్ కుమార్, సాత్విక్, నీరజ్, దేవి శ్రీ ప్రసాద్ ,సాయి హర్షిత్, గణేష్, మన్విత, నవ్య, హర్ష ,ప్రవళిక, స్రవంతి, సాత్విక తదితరులు పాల్గొన్నారు.



## పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్10:**

పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బీసీ సంఘ నాయకులు తుపాకుల ఎల్లగొండ స్వామి, నారాయణ వరపు శ్రీనివాసరావు, కొత్తగాండ్ల శ్రీలక్ష్మి, జక్కుల వెంకట రమణ, తంబారపు బ్రహ్మం, పరిగల కృష్ణవేణి, సటు వెంకటేశ్వర్లు, మాచర్ల యాలాద్రి నగేష్, మసనం శివరామకృష్ణ, ఎం. వెంకటప్పయ్య, బి. బాలకృష్ణ, బి. కృష్ణ, జి. వీరయ్య, జి. శ్రీనివాస్, జి. యల్లేశ్వరరావు, పిండిప్రోలు రామ్మూర్తి, శివరామకృష్ణ, ఎం. శ్రీనివాసరావు, పి. కృష్ణయ్య, మిట్టపల్లి శంకర్, గోనెల శివప్రసాద్, గోనెల రవిశంకర్, దాసరి నాగేశ్వరరావు, కె. గోవిందరావు, కె. కొండల రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ: భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిని కుడా, దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా అంతకుముందు భద్రకాళి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు. వచ్చేనెల దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి దర్శన నిమిత్తం వస్తుంటారు కాబట్టి అందుకు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆలయం ముందు, పార్కింగ్ స్థలాల్లో ఉన్న షాపులను పక్కకు మార్చాలని అన్నారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, భద్రకాళి దేవాలయ ఈవో రామల సునీత, ఏసీపీ సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, భద్రకాళి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రవణ్ కుమార్ రెడ్డి, వీరన్న, పూర్ణ చందర్, స్రవంతి, సతీష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హనుమకొండలోని వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద రానున్న బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్థల పరిశీలన చేశారు. ఏర్పాట్ల సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తిరుగుడుమెట్ట గ్రామములో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, తాళ్లపూడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నామన పరమేశ్వర రావు పర్యావరణ పరిరక్షణలో భాగముగా మొక్కలు నాటడం జరిగింది. తాళ్లపూడి లయన్స్ క్లబ్ పరిధిలో పదివేల మొక్కలు నాటడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు తెలియ చేశారు. క్లబ్ సెక్రటరీ లయన్ నున్న సోమశేఖర్ బాబు మొక్కలకు ట్రీగార్డ్స్ ఇస్తానని చెప్పారు. జోన్ చైర్మన్ పీఎంజేఫ్ లయన్ యనమదల సుబ్రహ్మణ్యం తాళ్లపూడి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు జనజీవన శ్రవంతిలో బాగా ఉపయోగపడతాయని, ఇంకా మరిన్ని సేవలు చేసి, లయన్స్ జిల్లాలో ప్రధమ స్థానం లో నివాలని కోరారు. లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కొఠారు కృష్ణా రావు, లయన్ లక్ష్మి పతి క్లబ్ కోశాధికారి లయన్ ఎల్లిన బ్రహ్మానందం పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నంతపాఠశాల అధ్యాపాక బృందం లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలంలో దొమ్మేరు గ్రామానికి చెందిన కోడి సోమేశ్వరి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన రూ. 83, 972/- ల విలువ గల చెక్కును అందజేసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో దొమ్మేరు వైస్ ప్రెసిడెంట్ కె. సుబ్బారావు వేమగిరి వెంకట్రావు కూటమి నాయకులు పాల్గొన్నారు



# లబ్ధిదారులకు ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ అందజేయాలి

## - నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్ లో భాగం గా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్ లో ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ అందజేత పురోగతిపై టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ నగర వ్యాప్తం గా 31 వేల దరఖాస్తులు స్వీకరించగా అందులో 50 శాతం దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, ఇంకా మిగిలియున్న దరఖాస్తులు పరిష్కరించి ప్రొసీడింగ్స్ అందజేయాల్సి ఉందని, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రతి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్రతిరోజు కనీసం క్షేత్ర స్థాయిలో 10 దరకాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. దరకాస్తుదారునికి టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యక్తిగతం గా ఫోన్ ద్వారా సమాచారం అందజేసి క్షేత్ర స్థాయి లో సంబంధిత ప్లాట్ ను శుభ్రం గా చేసి పెట్టుకునేలా వారికి ఫోన్ ద్వారా ముందస్తుగా తెలియజేసి అనంతరం అధికారులు పరిశీలన చేసి ప్రొసీడింగ్స్ అందజేసేలా చూడాలని మేయర్ అన్నారు.

ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, సమ్మయ్య, ఏ సి పి లు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, టి పి ఎస్ లు, టి పి బిఓ లు తదితరులు పాల్గొన్నారు.



# భారీ గణపతి భారీ ఊరేగింపు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

:ఘనంగా కొవ్వూరు మేరకవీధి వినాయక నిమజ్జనం కొవ్వూరు మేరకవీధి రౌండు రామాలయం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఉత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిసాయి. భారీ ఊరేగింపుతో డీజే సౌండ్ మధ్య స్వామి వారు నిమజ్జనానికి తరలివెళ్లారు. పట్టణంలోని వీధుల్లో భక్తులకు దర్శనమిస్తూ స్వామి ముందుకు సాగాడు. ఊరేగింపులో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వందలాది మంది భక్తులు, మహిళలు వెంటరాగా కొవ్వూరు గోష్పాద క్షేత్రం లో స్వామి వారి నిమజ్జనం వైభవంగా జరిగింది. యూత్ ఆధ్వర్యంలో సుమారు 5 వేలమంది భక్తులకు స్వామి వారి అన్నప్రసాదాన్ని వితరణ చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ పి విశ్వం ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేసారు



# యర్రగొండపాలెం మండలంలో ప్రభుత్వ పథకాల లింకేజ్ శిబిరం

నీలగిరి వార్త యర్రగొండపాలెం

సార్డ్స్ ఆధ్వర్యంలో, యర్రగొండపాలెం MPDO కార్యాలయంలో నిస్సహాయత పిల్లలు మరియు కుటుంబాల కోసం ప్రభుత్వ పథకాల లింకేజ్ శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం మండల MPDO శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హులైన వ్యక్తి దాకా చేరడం సమాజ అభివృద్ధికి చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల పిల్లలు మరియు కుటుంబాలు ఈ లింకేజ్ శిబిరాల ద్వారా అవగాహన పొందడం, తగిన వనరులు అందుకోవడం వల్ల ఆర్థిక, సామాజికంగా బలపడతారు. విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత వంటి రంగాలలో అందుబాటులో ఉన్న పథకాలపై ప్రజలు తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలి. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయి. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం మండల MPDO శ్రీనివాస్ , MEO-1 అంజనేయులు , MEO-2 మల్లునాయక్ , CDPO హేమలత , ICDS సూపర్వైజర్లు, గ్రామ స్థాయి బంగారు బాల్యం కమిటీ సభ్యులు, జిల్లా స్థాయి బంగారు బాల్యం కమిటీ మెంబర్ శ్రీ సుమన్ గారు మరియు సార్డ్స్ బృందం హాజరయ్యారు.



# వీర నారీ చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు

న్యూ శాయంపేట కూడలిలో ఐలమ్మ వర్ధంతి.

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

హనుమకొండ వీరనారీ చాకలి(చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా ఘనంగా నివాళులు అర్పించారు. హనుమకొండ న్యూ శాయంపేట కూడలి సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాచిదేవ ట్రస్ట్ భవన్ లో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే, కలెక్టర్లు, అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, బస్వరాజ్ కుమార్, చీకటి శారద ఆనంద్, మాచిదేవ ట్రస్ట్ మధు చందర్, వరంగల్ ఉమ్మడి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల భిక్షపతి, కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# 93 వేలు పలికిన లడ్డూ ప్రసాదం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పట్టణం 23 వార్డ్ రౌండ్ రామాలయం యూత్ వారు నిర్వహించిన వినాయక లడ్డు వేలం పాటలో 109 కేజీ ల ప్రసాదం లడ్డూ మండలంలోనే అత్యధిక ధర పలికింది. ఎస్ఆర్ఆర్ మస్తీ గ్యాంగ్, మీర్ పేట్, హైదరాబాద్ వారి తరుపున జి. వెంకట్ రెడ్డి, పసుపులేటి శివనాగ్, వీర రాఘవ రెడ్డి, బండ్ల కిరణ్, పి.ఎల్. నారాయణ, గంద్రోత్ స్వామి తదితరులు పాటలో పాల్గొని 93 వేలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వారికి యూత్ సభ్యులు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు రౌండ్ రామాలయం యూత్ 23 వార్డు. 109 కేజీల లడ్డూ : రూ. 93,000/- కైవసం చేసుకున్నారు



# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పట్టణం లో ఓ బార్ సమీపంలోని పాత బిల్డింగ్ పై అనుమానస్పద స్థితి లో ఓ వ్యక్తి మృతిచెంది ఉండడం కలకలం రేపింది. ఆ ప్రాంతంలో తీవ్రమైన దుర్గంధం వెలువడటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పట్టణ పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని విచారణ చేపట్టారు. భవనం పైన మృతదేహం పూర్తిగా పాడైపోయిన స్థితిలో ఉందని పోలీసులు తెలిపారు. మృతుడు చనిపోయి 10 రోజులు పైగా అయివుండవచ్చు అని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం ఆధ్వర్యంలో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి మృతుడు ఎవరనేది విచారణ చేస్తున్నారు.

# వైయస్ జగన్ కలిసిన గూడూరి శ్రీనివాస్, తోట రామకృష్ణ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లిలో బుధవారం వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం జిల్లా మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలతో విమేకం కావాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు.



# అనంత సభ సూపర్ సక్సెస్ వైకాపా దుష్ప్రచారం పనిచేయలేదు

## మంత్రి లోకేశ్ వ్యాఖ్య

అమరావతి,సెప్టెంబర్10నీలగిరి వార్త ప్రతినిధి

అనంతపురంలో నిర్వహించిన 'సూపర్‌సిక్స్ – సూపర్‌హిట్' విజయోత్సవ సభపై 'జె గ్యాంగ్' చేసిన వ్యతిరేక ప్రచారం ఏ మాత్రం ప్రభావం చూపించలేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయోత్సవ సభకు వస్తేనే సంక్షేమ పథకాలు ఇస్తామని సమీప గ్రామాల్లో ప్రభుత్వం తరఫున చాటింపు వేయించినట్లు– వైకాపా నాయకులు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. కల్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం అచ్చంపల్లిలో వైకాపా నేతలే ఈ కుట్రకు తెరలేపి ఒక వీడియో ప్రచారం చేశారని చెప్పారు. ఈ దుష్ప్రచారంపై వాస్తవాలు ఏంటని విచారించగా అసలు విషయం బయటపడిందన్నారు. వైకాపా నేతలు వారి పార్టీకి చెందిన ఓ కార్యకర్తతో దండోరా వేయించి ఆ వీడియోని సోషల్‌మీడియాలో పోస్టు చేసి ప్రచారం చేసినట్లు– వెల్లడైందని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సమావేశానికి రాకపోతే జరిమానా విధిస్తారనే తప్పుడు ప్రచారం కోసం ఒక ఆడియోను సోషల్‌మీడియాలో పోస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు చైతన్యవంతులయ్యారని, వైకాపా ఆటలు ఇక సాగవని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

## - గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహాలను నిర్మించుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి పాల్వంచ మండలం లోని ఇస్సాయిపేట్, పాల్వంచ గ్రామాలలో మరియు మాచారెడ్డి మండలంలోని లక్ష్మీరావులపల్లి గ్రామంలోని వివిధ నిర్మాణదశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పర్యటించి లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించినారు మరియు వారి యొక్క సందేహములను నివృత్తి పరిచారు .

ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరములను తెలియజేసినారు. ఇట్టి గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు. పర్యటనలో భాగంగా పాల్వంచ మండలములో నిర్మించినటువంటి నమూనా గృహమును సందర్శించి లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తక్కువ ఖర్చుతో దృఢంగా ఇంటి నిర్మాణం చేసుకొనుటకు అవగాహన కల్పించినారు.





ఈ కార్యక్రమంలో వై సుభాష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్), ఎం శ్రీనివాస్ ఏ ఈ (హౌసింగ్), ఎంపీడీవో లు పాల్వంచ మరియు మాచారెడ్డి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి నివాళులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎల్.బి. చందర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి వీనా చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ "చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నం. దళిత%-%బహుజన సమాజానికి ఆమె ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో. అలాగే జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, రాజయ్య , శ్రీకాంత్, నాగరాజు, రాజేశ్వర్, పవన్, అశ్వక్, సునీత, విజయ,జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



# భారతీయ విద్యార్థి మోర్చ అద్వర్యంలో భారీ ర్యాలీ.

- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని
- విద్యా శాఖ మంత్రి వెంటనే నియమించాలని
- ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటన రాకముందే బకాయిలను విడుదల చేయాలి.
- రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**

భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ విడుదల చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో వేలాది మందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9000 కోట్లపైగా విద్యార్థులకు రావలసిన బకాయిలు పెండింగ్లో ఉన్నాయని. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ కింద రావలసిన డబ్బులు కూడా పెండింగ్లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నోసార్లు మంత్రులకు,ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చిన విడుదల చేస్తామని మాట ఇచ్చి తప్పడం జరిగిందన్నారు. స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండడం వలన కార్పొరేట్,ప్రయివేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు. అలాగే




విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం వల్ల విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటన రాకముందే విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయలను విడుదల చేయాలని హెచ్చరించారు.లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్, అర్బస్ ఖాన్, జిల్లా ఇన్చార్జి పెరుమాండ్ల బుల్లెట్ చక్రవర్తి, నాయకులు గడ్డం రవి, చిట్యాల లింగం, ప్రసాద్,రాజు, శివకుమార్,మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు...

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులుగా గాదం సత్యనారాయణ, ట్రీబీనల్ కోర్టు జారీ ఉత్తర్వుల పత్రాన్ని అందజేసిన మేనేజింగ్ డైరెక్టర్ డోలి సింగ్. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం మోతె గ్రామానికి చెందిన నేను నా యొక్క ప్రాథమిక సభ్యత్వంను రాజకీయ కక్షపూరితంగా రద్దు చేయడం జరిగిందని, దానిపైన నేను ట్రీబినల్ కోర్టును ఆశ్రయించడం జరిగిందని, ట్రిబినల్ కోర్టు నా యొక్క సభ్యత్వంను అమలు చేస్తూ మోతే గ్రామ అధ్యక్షుడిగా , జిల్లా అధ్యక్షులుగా కోర్టు నుండి జారి ఉత్తర్వుల పత్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార అధికారి మేనేజింగ్ డైరెక్టర్ డోలిసింగ్ చేతుల మీదుగా పత్రాన్ని అందజేయడం జరిగిందని,మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మత్స్యపాల్సిన సహకార సంఘం అధ్యక్షులు కొరుపల మహేందర్, ఉపాధ్యక్షులు పాక నారాయణ, కార్యదర్శి కొరుపల సురేష్, మోతె గ్రామ డైరెక్టర్స్ బాలరాజు, రవి, చిన్న రాజులు, సుధాకర్, బాలయ్య, సభ్యులు సాయిలు, ప్రవీణ్ పాల్గొన్నారు.



# ప్రాథమిక ఉపాధ్యాయుల పై భారాన్ని తగ్గించండి

## స్టేట్ టీచర్స్ యూనియన్, రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రూరల్ ఎస్టియు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో సభ్యత్వం స్వీకరించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హన్మజిపేట లో ఎస్టియు వేములవాడ రూరల్ మండల శాఖ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం ఉన్నారు ఎన్నికలలో ఎస్టీయూ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులుగా ఎం కిషన్ మండల ప్రధాన కార్యదర్శిగా జి మహేష్ కోశాధికారిగా పి శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్ రేవోజు సదానందం లు నూతన మండల శాఖను అభినందించారు. ఉపాధ్యాయ విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపు నిచ్చారు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయు లపై సాంకేతిక పని భారాన్ని తగ్గించాలని విద్యా బోధనకు వారికి ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని ఈ సందర్భంగా విద్యాశాఖను కోరారు ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని విభాగాల్లో ఎంఈఓ డిప్యూటీ ఇఓ జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు కల్పించాలని కోరారు గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు అన్ని జిల్లాల్లో ఇప్పటికే నిధులు విడుదల చేశారని తెలిపారు సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేసి సిసిఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2023 లో ఇవ్వాల్సిన పిఆర్సి ఇంతవరకు ఇవ్వలేదని, మరో పిఆర్సి గడువు సమీపించేలా ఉందని తెలిపారు తక్షణమే ప్రభుత్వం పిఆర్సి నివేదిక ఉత్తర్వులు తెప్పించి అమలు చేయాలని కోరారు.




# సీఎం పర్యటన పై భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన (తేది: 15.09.2025) సందర్భంగా భద్రతా ఏర్పాట్లు పరిశీలించి, పోలీసు అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర.జిల్లా ఎస్పీ బుధవారం సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతం, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు మరియు విఐపి రాకపోకల మార్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ %ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ, విఐపి రాకపోకలు, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో సైన్ బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని, ప్రతి విభాగంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మదీన మజీద్ కమిటీ హాల్ నిర్మాణానికి రూ. 6 లక్షల నిధులు మంజూరు

## - ప్రొసీడింగ్ కాపీని అందజేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ మదీనా మజీద్ కమిటీ హాల్ నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి ఈ సందర్భంగా గతంలో నాలుగు లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు అయితే బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భవన నిర్మాణాన్ని పరిశీలించి మిగతా రెండు లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో సంఘ సభ్యులు సాబీర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కాంగ్రెస్ నాయకులు పులి రాంబాబు పుల్కం రాజు కట్కూరి శ్రీనివాస్ తోట రాజు చిలుక రమేష్ అబ్దుల్ రజాక్ తదితరులు ఉన్నారు.




# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థం రాజు పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్ నిమ్మశెట్టి విజయ్ మారం కుమార్ నీలం శేఖర్ జోగిని శంకర్ సిరిగిరి చందు గోలి మహేష్ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్ కృపాల్ పర్వేజ్ అంజత్ పాషా అంజయ్య దేవరాజుఅరుణ్ పోతు అనిల్ పులి రవి శ్రీనివాస్ రావు ప్రేమ్ చారీ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

## - సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి - సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను చాకలి ఐలమ్మ వర్ధంతి నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరల జమీందారులు జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధాను యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజల కండగా నిలబడ్డారని అన్నారు. పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాగిరి రద్దు చేయబడిందని జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు.ఇలాంటి మహత్తర పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆ పోరాటంలో అనేకమంది ముస్లింలు ముగ్దీమ్ మోయిద్దిన్, సోయబుల్లా ఖాన్,షేక్ బందగి తదితరులు నిజాం పాలన వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని అన్నారు. ఈ రాష్ట్రంలో సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఈ చరిత్రను జరపాలని చూస్తే సూర్యునిపై ఉమ్మేసినట్టేనని అన్నారు. ఈనెల పది నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణంలో హుకుంపేట పిఏసిఎస్ స్థలం..

## - సర్వే చేసి అప్పగించాలంటూ తహసిల్దార్ కు వినతి

**హుకుంపేట నీలగిరి వార్త ప్రతినిధి**

కబ్జాలకు కాదేది కనర్హం అన్న చందంగా ఖాళీ స్థలాలు ఏవైనా ఉంటే కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కిపోతున్నాయి. ప్రైవేట్ స్థలాలే కాకుండా ప్రభుత్వ స్థలాలను సైతం దర్జాగా కబ్జా చేసి వ్యాపారాలు చేసే లబ్ధి పొందుతున్నారు కబ్జా రాయుళ్లు అనే అభిప్రాయాలు బాటంగా వినిపిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం కు సర్వేనెంబర్ 71/1లో సుమారు 15 సెంట్లు స్థలం కలదు. ఇందులో నాలుగు పాత గోదాములు, ఒక కార్యాలయ భవనం ఉండగా మిగిలిన కాలు స్థలం సైతం పిఏ సి ఎస్ ఆధీనంలో ఉంది. అయితే ఈ స్థలాన్ని గ్రామానికి చెందిన కొంతమంది స్వార్థపరులు ఆక్రమించుకొని దర్జాగా బడ్డీలు ఏర్పాటు చేసుకొని వ్యాపారులు చేస్తూ తన జేబులో నింపుకుంటున్నారు. ఏళ్ల తరబడి సొసైటీ స్థలం లో వ్యాపారం చేస్తూ లబ్ధి పొందుతున్న అక్రమణదారులు సొసైటీ సిబ్బందిపై తిరగబడుతున్న సంఘటనలు లేకపోలేదు. దీంతో పిఏసిఎస్ చైర్పర్సన్ , సీఈఓ లిఖితపూర్వకంగా మండల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. తమ సొసైటీకి చెందిన భూమిని తమ వద్ద ఉన్న మ్యాప్ ప్రకారం సర్వే జరిపి ప్రొసీడింగ్ పేపర్లు అప్పగించాలని వినతి పత్రంలో కోరారు. కేంద్ర ప్రభుత్వం వారి సహకారం తో భవనం నిర్మించుటకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు ఇలాంటి తరుణంలో ఎటువంటి జంకు బొంకు లేకుండా ఒక సొసైటీ స్థలాన్ని ఆక్రమించి నప్పటికీ గ్రామంలోని ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలో ఆక్రమణదారులు భయపడే విధంగా అధికారులు చర్యలు చేసుకోవడం లేదని అందుకే ఏమాత్రం ఖాళీ స్థలం కనిపించిన ఆక్రమించి పాగా వేస్తున్నారని ఆక్రమణదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటే ఖాళీ స్థలమును కబ్జా చేసేందుకు వెనకడుగు వేస్తారని అభిప్రాయాలు లేకపోలేదు. ఎప్పటికైనా అధికారుల స్పందించి పంచాయతీ ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఈ





ప్రాంతీయులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో %జుఖుఎం% చైర్పర్సన్ తాంగుల మోహన్ దాస్ మెంబర్లు వంతాల గాసన్న సరస్వతి రైతులు సత్తిబాబు సురేష్ సీఈఓ అప్పలనాయుడు కృష్ణంరాజ పాల్గొన్నారు .

# రుద్రమ్మ దేవి సెల్ఫ్ డిపెన్స్ అకాడమీ మెగా కరాటే బెల్ట్ టెస్ట్ ప్రోగ్రామ్

### డాక్టర్ సుమన్ తలవర (చైర్మన్ ఆర్ఎస్ కెఏ ఇండియన్ ) హాజరు

**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

రుద్రమ్మ దేవి సెల్ఫ్ డిపెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 14 నా మెగా కరాటే బెల్ట్ టెస్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు రుద్రమ్మ దేవి సెల్ఫ్ డిపెన్స్ అకాడమీ చైర్మన్ ' సాగిని. రాజేశ్వరరావు (బ్లాక్ బెల్ట్ 4 వ డౌన్ )స్థానిక విలేఖర్లకు తెలిపారు. ఆయన బుధవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ.... ఈనెల 14 నా అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రం తలరిసింగ్ ప్రభుత్వ సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో మా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తునట్లు, మెగా కరాటే బెల్ట్ టెస్ట్ ప్రోగ్రామ్' లో ఆర్ ఎస్ కె ఏ చైర్మన్ ఇండియాన్ డాక్టర్ సుమన్' తలవర ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ఆయనతో పాటు డాక్టర్ వి రవి (బ్లాక్ బెల్ట్ 7వ డౌన్) ఇండియాన్ చీఫ్ ఆర్గనైజర్ అండ్ ఎగ్జామినర్, డాక్టర్ లక్ష్మి సామ్రాజ్యం (బ్లాక్ బెల్ట్ 6వ డౌన్) మొదలగు వారు కూడా హాజరు కానున్నారని అన్నారు. కావున ఆసక్తి కలిగి కరాటే నేర్చిన యువతి యువకులు ఈనెల 14 నా మెగా కరాటే బెల్ట్ టెస్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొనా వచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్. రామారావు కుంపు మాస్టర్ 4వ డౌన్ పాల్గొన్నారు.



# మహిళలకు సంతోషం పురుషులకు ప్రాణ సంఘటన

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల మహిళలకు సంతోషం కలుగుతున్న మగ ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ బస్సు వచ్చిందంటే చాలు మహిళలు గుంపులు గుంపులుగా వెళ్లి టిక్కెట్ ఇచ్చి ప్రయాణం చేయాల్సిన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. చోడవరం ఆర్టిసి కాంప్లెక్స్ బస్సు వచ్చిందంటే చాలు మహిళలు గుంపులు గుంపులుగా వెళ్లి బస్సు గేటు వద్ద తోపులాటలు ప్రారంభిస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సులో ఉన్న మగ ప్రాణికులు దిగాలన్నా బస్సు ఎక్కడన్నా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



# నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్,సెప్టెంబర్10నీలగిరి వార్త ప్రతినిధి**

: నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ– తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# అల్లూరి జిల్లాలో నేటికీ తెరుచుకోని ప్రభుత్వ పాఠశాలలు

**అల్లూరి జిల్లా నీలగిరి వార్త ప్రతినిది**

అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో నేటికీ ప్రభుత్వ పాఠశాలలో తెలుసుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. జీకే వీధి వీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ నే లజర్త గ్రామం లో గల ప్రభుత్వ పాఠశాలలు ఈ ఏడాది జూన్ నెల ప్రారంభం నుండీ నేటి వరకు ఒక్కరోజు పాఠశాలలు తెరుచుకోలేదు. దీంతో గుమ్మిరేవులు, దారకొండ పంచాయతీ పరిధిలో గల గుమ్మిరేవుల, కాకనూరు, చెరుకుమళ్ళ, నేలజర్త,మాదిగమల్లు , తోకరాయి కమ్మరితోట, చోడిరాయి, పాఠశాలలు మూత పడ్డాయి. పాఠశాలలు తెరుచుకోక పోవడంతోతమ పిల్లలు విద్యకు దూరమై గెడ్డలు,వాగులు ,చెట్ల, ప్రాంతాల్లో. తిరుగుతున్నారు. మండల విద్యా శాఖ అధికారులు ను ఉపాధ్యాయులను నియమించాలని అడిగితే జిల్లా అధికారులకు తెలియ జేయండి అని సమాధానం చెబుతున్నారు. మా పంచాయతీలో ఉన్న నెలజర్త పాఠశాలలో 100 మంది పిల్లలకు ఒక్క టీచర్ కూడా లేరు. కేవలం భాష వాలంటీర్ తోనే గత నెల రోజులుగా నడుస్తుంది. ఆ స్కూల్. ఏజెన్సీ లో విద్యా ప్రమాణాలను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు కేటాయిస్తుంది. ఈ జిల్లాలో మాత్రం ఉపాద్యాయుల కొరత ఏర్పడి, గిరిజన ఆదివాసీ విద్యార్థులకు మాత్రం విద్య సక్రమంగా అందడం లేదు. దీనిపై జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారి వారు వెంటనే గుమ్మిరేవుల,దారకొండ పంచాయతీల లో తాత్కాలికంగా నైనా ఉపాధ్యాయులను నియమించాలని గుమ్మిరేవుల, దారకొండ పంచాయతీల పరిధిలో గల విద్యార్థులు తల్లితండ్రులు కోరుతున్నారు.



# 100 పడకలు కానున్న చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి

### 30 నుండి 100 పడకలు ఆసుపత్రి గా అప్ గ్రేడ్

### రూ. 6 కోట్లు నిధులు మంజూరు.

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకలు నుండి 100 పడకలు ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేసేందుకు సన్నాహాలు మొదలు పెట్టినట్లు అధికార వర్గాలు బోగట్టా. చోడవరం, మాడుగుల నియోజక వర్గాలకు చెందిన ప్రజలు నిత్యం ప్రమాదాలు అత్యవసర సమయాల్లో చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలి వస్తు0టారు. 2015–16 లో స్తానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు నాబార్డు నిధులు రూ. 3 కోట్ల 50 లక్షలతో 30 పడకలు ఆసుపత్రి గా అభివృద్ధి చేశారు. వైద్య సిబ్బంది భవనాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. పెరుగుతున్న ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం 30 పడకల నుండి 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు ఆదేశించినట్లు వైద్య వర్గాలు చెబుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యంతోపాటు, ధనిక పేద వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా ఎక్స్– రే, ల్యాబ్ టెస్టులు, అంబులెన్స్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. సుమారు పది ఏళ్ల తర్వాత స్థానిక ప్రభుత్వాసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా మార్పు చెందుతుండడంతో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# రాజ్మా విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

### - సర్వంచ్ వెంకట్రావు

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

రాజ్మా విత్తనాలతో రైతులు ఆర్థిక పురోగతి సాధించాలని పోతంగి సర్పంచ్ వి.వెంకటరావు చెప్పారు. మండల కేంద్రంలో గల రైతు భరోసా కేంద్రంలో హెచ్ఎ ఆధ్వర్యంలోబుధవారం రాజ్మా విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రాయితీ ద్వారా అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రైతులు ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కృష్ణ రైతులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సన్మానం

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలో జాకర వలస గ్రామంలోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి.ధర్మ ఉపాధ్యాయుడు,సాగర గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జాకెరు రాజ్ కుమార్ ఉపాధ్యాయులకు డుంబ్రిగూడ మండల యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు యస్. బాలకృష్ణ అధ్యక్షతన సన్మాన అభినందన సభను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కన్నయ్య మాట్లాడుతూ ఇద్దరు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు రావడం గర్వకారణం అని వారి కష్టానికి శ్రమ దక్కిన గౌరవం అని తెలిపారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కే రఘునాథ్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియా జేస్తూ వారు ఉపాద్యాయ వర్గానికి ఆదర్శమన్నారు.అదే విధంగా సన్మాన గ్రహీత ధర్మ మాస్టారు మాట్లాడుతూ తెలుగు భాష తెలియని పిల్లలకు సులువైన పద్ధతుల్లో కృత్యలతో నేర్పించడం వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం యూట్యూబ్ లో వీడియోలు ప్రదర్శన కావడం వల్ల నాకు ఈ అవార్డు దక్కిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కె రాజారావు, సీనియర్ యుటిఎఫ్ నాయకులు టి సుబ్బారావు , కార్యవర్గ సభ్యులు ఎం సత్యనారాయణ ఎం మోహన్ మేఘనాథ్ ,కే గెన్నూ, జి దుక్కు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు




# బైలపూడి, జైతవరం జంక్షన్ లో సీసీ కెమెరా ఏర్పాటు.

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని బైలపూడి జైతవరం జంక్షన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బైలపూడి కూటమి నాయకులు, జనసేన చీడికాడ మండల అధ్యక్షులు జి.వి.మూర్తి, బైలపూడి సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ ప్రసాద్, టీడీపీ గ్రామ అధ్యక్షులు గణపతి ల ఆర్థిక సహకారంతో, చీడికాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో ఐదు కిలోమీటర్ల వరకు రికార్డు చేయగల సామర్థ్యం కలిగిన హై విజన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా, అనుమానితులు సంచరించకుండా ఈ సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, గ్రామ ప్రజల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం పొందాలన్నారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించి, గ్రామ అభివృద్ధి, భద్రత కోసం ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు.



# రైల్వే స్టేషన్ పరిరక్షణ సమితి నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

2019నాటి హాల్ట్ లను పునరుద్ధరణ చేయమని గత రెండు సంవత్సరాలుగా అనేక విజ్ఞప్తుల కు స్పందించని రైల్వేశాఖ సవతి తల్లి వైఖరిని ఖండిస్తూ బుధవారంకొవ్వూరు రైల్వే స్టేషన్ వద్ద రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలోగారపాటి రామ్మోహన్ రావ్, హజీబు జగన్నాధ రావ్, చామర్తి విశ్వనాథ రావ్, అలీషా, చెల్లేశ్వర రావ్, నక్కా వెంకటరత్నం, శరత్ బాబు వై కే శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.



# కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శి చిత్ర విజయంతో సూపర్ ఫీమేల్ హీరోగా ప్రశంసలు

'లోక చాప్టర్ 1: చంద్ర' తెలుగులో కొత్త లోకగా విడుదలై మంచి ఆదరణ తెచ్చుకుంది. ఇప్పటికే 200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రంతో థియేటర్లలో కల్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు- వసూలు చేస్తోంది. దీనిపై కల్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేసింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు- మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. 'లోక చాప్టర్ 1: చంద్ర' మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగిందని కల్యాణి ప్రియదర్శన్ చెప్పారు. డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగో మలయాళ చిత్రంగా నిలిచిందని పేర్కొంది.





# వివాదంలో నయనతార డాక్యుమెంటరీ

## చంద్రముఖి క్లిప్స్ వాడకంపై మద్రాస్ హైకోర్టు నోటీసులు

లేడి సూపర్‌స్టార్ నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఆమె నటించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్ ' ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్‌లను ఉపయోగించారని ఆ సినిమా నిర్మాత ధనుష్ అప్పట్లో నయనతారపై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశాడు. అయితే ఈ వివాదం ముగియకముందే తాజాగా మరో కేసులో ఇరుక్కుంది నయన్. ఈ డాక్యుమెంటరీలో తమ అనుమతి లేకుండా 'చంద్రముఖి' సినిమాలోని క్లిప్‌లను ఉపయోగించారంటూ 'ఏపీ ఇంటర్నేషనల్' అనే సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రముఖి' సినిమా హక్కులు తమ వద్ద ఉన్నాయని, తమ అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో ఆ సినిమా క్లిప్‌లను వాడారని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై నయనతార, నెట్‌ఫ్లిక్స్‌కు రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ వివాదంపై సమాధానం ఇవ్వాలని నయనతార, నెట్‌ఫ్లిక్స్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై అక్టోబర్ 6 లోపు స్పష్టత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కాగా ఈ రెండు వివాదాలతో నయనతార డాక్యుమెంటరీ ఇప్పడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తమ అనుమతి లేకుండా ఆ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సన్నివేశాలు ప్రదర్శించడంపై నిర్మాణ సంస్థ 'ఏబీ ఇంటర్నేషనల్' మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఆ సన్నివేశాలను తొలగించాలని, రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ ప్రసారం అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది.

# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి

నటుడు వరుణ్ తేజ్,లావణ్య త్రిపాఠి దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు- వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీ-లు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు. లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ - లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు.

